## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల కలెక్టర్



2లో...


# కరీంనగర్ వార్త

సోమవారం 26, డిసెంబర్ 2022 | 16 పేజీలు


### బిఆర్ఎస్ నాయకులు అంతర్గత విభేదాలతో

# కేటీఆర్‌కు చుక్కెదురు



**లోకల్ నాయకుల తీరుతో...**
**కేటీఆర్ ఇలాకాలో కమలం వికసించేనా**

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పురపాలకశాఖ, ఐటీ మంత్రి కేటిఆర్ సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా వాటిని స్థానికంగా ఉండే నాయకులు పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విఫలం చెందారని స్పష్టంగా కనిపిస్తుంది. మంత్రి కేటీఆర్ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. కానీ నాయకులు ఏదో ఒక రకంగా అంతర్గత కలహాలతో ఈ ప్రాంతాన్ని వార్తల్లో నిలుపుతున్నారు.

2 లో..



### నేడే సెస్ ఎన్నికల ఓట్ల

# లెక్కింపు




**- ఓటింగ్ అంచనాలు వేసుకుంటున్న పార్టీల నాయకులు**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో సహకార విద్యుత్ సరఫరా సంఘం(సెస్) ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవిష్యత్తు బ్యాలెట్ బాక్స్‌లో దాగి ఉంది. సోమవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో పోటీలో నిలిచిన అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్ మొదలైంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు ఓటింగ్ సరళిని అంచనాలను వేసుకుంటూ, గెలుపు బాటలో ఎవరి ధీమాలో వారు ఉన్నారు. కాగా సోమవారం ఓట్ల లెక్కింపుతో జెండాను ఎవరు ఎగురా వేస్తారనే టెన్షన్ కాస్త అభ్యర్థులతో పాటు, ప్రజల్లో సైతం నెలకొంది. మరి కొన్ని గంటల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది.

### ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ

# క్రిస్మస్

**అన్ని వర్గాలను ఆదరిస్తున్న తెలంగాణ ప్రభుత్వం**

**మంత్రి గంగుల కమలాకర్**



2వ పేజీలో...

**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు కుల,మతాలకు అతీతంగా జరుపుకునే పండుగా క్రిస్మస్ అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

## పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టేందుకు కేంద్రం కుట్ర

**- బొగ్గు బ్లాక్ వేలాన్ని రద్దు చేయాలి**

**- నేడు గోదావరిఖనిలో ఎమ్మెల్యే చందర్ పోరు దీక్ష**




9వ పేజీలో...

## గోదావరిఖని

# గాంధీనగర్-2 వీధి?

**- హైటెక్ వ్యభిచారం**

**- నిద్రపోతున్న నిఘా విభాగం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని పట్టణ ప్రాంతంలో వ్యభిచారం రాకెట్ జోరుగా సాగుతుంది. వ్యభిచారం అంటే మామూలు స్థాయిలో కాకుండా హైటెక్ లెవల్‌లో కొనసాగుతున్న ఈ వ్యభిచారం గుట్ట బట్టబయలు చేయాల్సిన నిఘా విభాగం అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి.

2 లో..

# బిఆర్ఎస్ నాయకుల అంతర్గత విభేదాలతో కేటిఆర్‌కు చుక్కెదురు

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రాన్ని ముందుండి నడిపిస్తున్న మంత్రి కేటిఆర్‌కు అక్కడ రాష్ట్ర నాయకత్వాన్ని సమన్వయం చేయడము ఈజీ అవుతుంది. కానీ ఈ లోకల్ నాయకులను సమన్వయం చేయడం కోసం నాయకులకు చివాట్లు పెట్టినా దారిలోకి వస్తలేరని కింది స్థాయి కార్యకర్తలు అనుకుంటున్నారు. సిరిసిల్ల మున్సిపల్ ఎలక్షన్లో పార్టీ అభ్యర్థులు కాకుండా రెబల్స్ అధిక సీట్లలో కౌన్సిలర్లుగా గెలుపొందారు. దీంతో ఏ విధంగా అంతర్గతంగా విభేదాలు ఉన్నాయో స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో ఒక్క ఇంట్లో రెండు పదవులు ఉన్నాయని, పట్టణ పార్టీ అధ్యక్షుడుగా కొత్తవారిని నియమించాలని కొందరు నాయకులు అంతర్గతంగా రహస్య మీటింగ్‌లు పెట్టుకున్నారు. మంత్రి చొరవతో దానికి ఫుల్‌స్టాప్ పడింది. కొద్ది నెలల క్రితం మెజార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు మంత్రి కేటిఆర్ వద్దకు హైదరాబాద్‌కు పట్టణ అధ్యక్షుడుతో ఉన్న అంతర్గత విభేదాల కారణంగా అందరూ కౌన్సిలర్లు బస్సులో వెళ్లి వారి బాధలను వెలిబుచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ 28వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన పత్తిపాక పద్మ పార్టీకి రాజీనామా చేస్తున్నానని విలేకరుల సమావేశం పెట్టి మరీ ప్రకటించారు. సిరిసిల్ల పట్టణంలో ఆ కొందరు నాయకుల వల్లే రాజీనామా చేస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో నా ఓటమి కోసం వారు తీవ్రంగా కృషిచేశారని తెలిపారు. ఆ కొందరు ఎంత ఇబ్బంది పెడుతున్న కేటిఆర్ రామన్న కోసమే పార్టీలో ఇన్ని సంవత్సరాలుగా కొనసాగానని తెలిపారు. వారి వల్లే సిరిసిల్లలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని, మంత్రి కేటిఆర్‌కు నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఉద్యమం సమయంలో జెండా మోసిన, పనిచేసిన కిందిస్థాయి నాయకులను, కార్యకర్తలను మంత్రిని కలిసే అవకాశం లేకుండా చేస్తున్నారని అన్నారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్‌కు తెలంగాణ పవర్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్ డెవలప్మెంట్ రాష్ట్ర కార్పోరేషన్ పదవిని కట్టబెట్టారు. అప్పటి నుండి ఏదో రకంగా గూడూరు ప్రవీణ్ వార్తల్లో నిలుస్తున్నారు. సెస్ ఎన్నికల తర్వాత పెట్టిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్‌కు బదులు బిజెపి 15 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని నోరు జారారు. దీంతో బిజెపి సోషల్ మీడియా విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు. లోకల్ నాయకుల మధ్య ఆధిపత్య పోరుతో మంత్రికి తలపోటుగా తయారైంది. ఎల్లారెడ్డిపేటకు చెందిన తోట ఆగయ్యకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుని బాధ్యతలు అప్పగించారు. ఒక సందర్భంలో సిరిసిల్లలో కార్యక్రమం చేసినప్పుడు పట్టణ అధ్యక్షుని ఫోటో వేయలేదని వార్తలు కూడా వచ్చాయి. సిరిసిల్ల నాయకులు ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. సిరిసిల్ల సెస్ ఎన్నికలను మంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సెస్ ఎన్నికల్లో సునాయాసంగా గెలవాలి. కానీ నాయకుల అంతర్గత విబేధాలతో తీరుతో... కొన్ని సెగ్మెంట్లలో కమలంతో నువ్వా...నేనా అన్నట్లుగా పోటీ జరిగింది. జిల్లా నాయకులను, మండల నాయకులను సమన్వయ పరచడంలో జిల్లాలో ఎక్కడ నాయకత్వ లోపం జరిగింది.. ఈ ఎన్నికలను, అభ్యర్థులను అంచనా వేయడంలో... మరి వీరి అంచనాలు ఏ మేరకు ఫలిస్తాయో చూడాలి. ఫలితాలు బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండబోతున్నాయని నాయకులు అంటున్నారు. సెస్ ఎన్నికల ఫలితాల తర్వాత.. అప్పుడు నాయకుల అంతర్గత విబేధాల వ్యవహారం బయటపడే అవకాశం ఉంది. వీరి అంతర్గత వివాదాలతో బిజెపి ఈ ఎన్నికల్లో అనుకూలంగా మలుచుకుంది. సిరిసిల్ల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు సెస్ మాజీ వైస్ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ బిజెపిలో చేరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత అయిన మంత్రి కేటిఆర్ నామినేషన్ వేస్తేనే భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉండాలి.. అలాంటిది నాయకుల అంతర్గత విబేధాల తీరుతో రాబోవు ఎన్నికల్లో కేటిఆర్‌కు ఎలా ఉండబోతుందో...! చూడాలి.. సెస్ ఎన్నికల ఫలితాల తర్వాత మంత్రి కేటిఆర్ లోకల్ నాయకులను మందలిస్తాడా...! ప్రక్షాళన చేస్తాడా..అనేది వేచి చూడాలి.

# గోదావరిఖని గాంధీనగర్-2వ వీధి?

మొదటి పేజీ తరువాయి...

పట్టణం నడిబొడ్డున సాగుతున్న ఈ రాకెట్ ఎందుకు చేధించడం లేదని సవా లక్ష ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పేరు గాంచిన గాంధీనగర్‌లో గాంధీ విగ్రహం ఎదురుగా ఉన్న కాలనీలో అశోక్ నగర్ సమీపంలో ఉంటుంది ఈ అడ్డా. గాంధీ విగ్రహం వెనుక ఉన్న కాలనీ అంతా గాంధీనగర్ అని పిలుస్తే ఎదురుగా ఉన్న కాలనీని టిడిపి కార్యాలయం వెనుక ఉన్న కాలనీని గాంధీనగర్ 2వ వీధిగా అక్కడి ప్రజలు పిలుస్తారు. సింగరేణి క్వార్టర్‌ల లైను తర్వాత వచ్చే పక్కనే సొంత ఇండ్లు ఉన్నాయి. ఆ అక్కడే ఈ అడ్డా ఉంటుంది. అందులో విశాలంగా రేకుల షెడ్డులో ఈ రాకెట్ కొనసాగుతుంది. దూర ప్రాంతాలకు చెందిన యువతులను ఇక్కడికి రప్పించి గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యవహారం కొనసాగుతుంది. దాదాపుగా ఒక సంవత్సరం కాలంగా సాగుతున్న ఈ వ్యవహారం చుట్టూ పక్కల వారు కొందరు అధికారులకు సమాచారం ఇచ్చిన కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. ఈ ప్రాంతానికి విజయవాడ, విశాఖ పట్నం, హైదరాబాద్ లాంటి నగరాలతోపాటు కోల్‌బెల్ట్ ఏరియాకు చెందిన జిల్లా కేంద్రం నుంచి కూడా అమ్మాయిలను కూడా పిలిపించి కొంత కాలం ఇక్కడ వినియోగించాక తిరిగి రిటర్న్ పంపిస్తున్నట్లు సమాచారం. పట్టణంలో ఇంత విచ్చలవిడిగా జరుగుతున్న వ్యభిచారం స్వేచ్ఛగా కొనసాగడం పట్ల ఇక్కడి ప్రజలలో తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా గోదావరిఖని గాంధీనగర్‌లో ఇలాంటి ఒక వ్యభిచారం రాకెట్ పోలీసులు చేధించారు. అప్పుడు ఒక ప్రముఖ చర్చి సమీపంలో ఉండగా, ఇప్పుడు ఒక మజీదు దగ్గరగా ఉండటం గమనార్హం. పట్టణంలో అశోక్ నగర్ మజీద్‌తోపాటు అక్కడ సమీపంలోనే ఒక పెద్ద వాటర్ ట్యాంక్ కూడా ఉంది. ల్యాండ్ మార్క్ తేలికగా ఉండే ప్రాంతాలలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు కొనసాగటం వింతగా ఉంది. అలాగే గంగానగర్‌లో కూడా ఒకటి ఇలాంటి రాకెట్ నడుస్తున్నట్లు తెలుస్తుంది. ఇదంతా కూడా స్థానిక నిఘా దళాలు అప్రమత్తంగా లేకపోవడం, ఐడి పార్టీ వంటి పోలీసులు గస్తీగా సరిగా నిర్వహించకపోవడం కారణాలుగా పరిగణిస్తారు. ప్రస్తుతం ఫ్రెండ్లీ పోలీసింగ్ నడిసే నగరంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు కొనసాగడం పట్ల పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించాలని పలువురు ప్రముఖులు కోరుతున్నారు.

# ఘనంగా వాజ్‌పయ్ జన్మదిన వేడుకలు

**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

నర్సంపేట బిజెపి కార్యాలయంలో ప్రతి బూత్‌లలో అటల్‌బిహారి వాజిపేయి 98వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ పాల్గొని మాట్లాడుతూ అధికారం కన్నా పార్టీల కన్నా మనకు ఈ దేశమే శాశ్వతం అని చాటిచెప్పి ఈ మట్టి కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన భారతమాత ముద్దుబిడ్డ అటల్‌బిహారీ వాజ్‌పేయి అని అన్నారు. నేడు వారి జయంతిని పురస్కరించుకొని కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి సూపరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, చిలువేరు రజిని భారతి, రమేష్, రవి, హైమ రామకృష్ణయాదవ్, వంగ అశోక్ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, నూనె రంజిత్, పుట్ట కవిత, పుట్ట రాజు, కందికొండ శ్రీను, వరంగల్ జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు పెంచాల సతీష్, నర్సంపేట పట్టణ యువ మోర్చా ఉపాధ్యక్షులు పెంచాల సతీష్, నర్సంపేట పట్టణ యువమోర్చా అధ్యక్షులు గూడూరు సందీప్, జనరల్ సెక్రటరి సామల ప్రవీణ్ కుమార్, బొడిగె ఈశ్వర్, చింతం విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో...

దేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్‌బిహారి వాజ్‌పయ్ జన్మదిన వేడుకలు మండలంలోని ఉప్పపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పయ్ దేశాభివృద్ధి కోసం చేసిన సేవలు మరిచిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంగెం శంకర్, విజయ్‌కుమార్‌రెడ్డి, రాజు, కర్ణాకర్, బాలకొమురు, రమేష్, ఎండి.గౌస్‌పాషా, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో...

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పయ్ జన్మదిన వేడుకలు బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన ఆదివారం బస్టాండు కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల ఇంచార్జి రేసు శ్రీనివాస్, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అవినీతి రహిత పాలకుడు మచ్చలేని మహానాయకుడు మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పయ్ ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని ఆయన కోరారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిల



పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లె రమేష్, యువ మోర్చా అధ్యక్షులు సాయి కుమార్, వక్కల శివకుమార్, కుమారస్వామి, వేముల రాజు తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

భారతరత్న మంచికి మారుపేరు మాజి ప్రధాని ప్రియతమ నేత అటలన బిహారి వాజ్పేయి 98వ జయంతి కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నెక్కొండ మండల కేంద్రంలో మండల నాయకత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్ర మానికి మండల ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మాచర్ల రాజేందర్, సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీని వాస్, కక్కెర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల కలెక్టర్

మొదటి పేజీ తరువాయి...



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ గుగులోతు రవి కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ చైర్మన్ మారుతి, స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్

మొదటి పేజీ తరువాయి...



ఆదివారం కరీంనగర్ మానేరు డ్యాం సమీపంలోని బ్లెసింగ్ గాస్పెల్ మినిస్ట్రీట్ చర్చిని మంత్రి గంగుల,మానకొండూర్ ఎమ్మెల్యే రసమయ్ బాలకిషన్,మేయర్ వై సునీల్ రావుతో కలిసి ప్రారంభించారు.అనంతరం కరీంనగర్ ఎస్పీ బంగ్లా సమీపంలోని సీఎస్ఐ వెస్లీ కేథడ్రల్ చర్చికి వెళ్లి,క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచం శాంతియుతంగా ఉండాలని కోరుకున్న వ్యక్తి యేసుప్రభు అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.ఈ క్రిస్మస్‌ను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో,క్రిస్మస్ దుస్తులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,క్రిస్టియన్ మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం యాసంగి పంట రుణాలు ఇవ్వాలి

**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం యాసంగి పంట రుణాలు ఇవ్వాలని ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, కౌలు, పోడు రైతులకు రుణాలు ఇవ్వాలని, రైతుబంధు నిధులు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని తెలంగాణ రైతు సంఘ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. అనంతరం శోభన్ మాట్లాడుతూ 2022 యాసంగి సాగు ప్రారంభమై ఇంతవరకు బ్యాంకులు ప్రకటించిన రుణ ప్రణాళికను అమలు చేయలేదు. రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ పంట రుణాల యాసంగికి రూ. 34154 కోట్లు ప్రకటించారు. కానీ ఆచరణలో రుణాల పంపిణి జరగడం లేదన్నారు. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం రైతుల నుండి వసూళ్ల కానీ జప్తులు కానీ చేయరాదు, వ్యవసాయ పనుల్లో మునిగివున్న రైతుల గందరగోళం కాకుండా చూడాలన్నారు. అయినా బ్యాంకులు అతిక్రమణలు చేస్తూనే వున్నాయి. బ్యాంఎకులు చేస్తున్న మరో అతిక్రమణ ఏమిటంటే తమ వ్యాపారంలో 40 శాతం వ్యవసాయ రుణాలివ్వాలి. అందులో 18 శాతం పంట రుణాలివ్వాలన్నారు. మిగిలిన 22 శాతం దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ గానీ, జిల్లా స్థాయిలో జరుగుతున్న బ్యాంకర్ల సమావేశాలు గానీ విషయాలు పాటించడం లేదన్నారు. ఆ కమిటీలలో రైతు ప్రతినిధులను లేకుండా చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇస్తామని చెప్పిన బ్యాంకర్లు ఏనాడు ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇస్తామని చెప్పిన బ్యాంకర్లు ఏనాడు ఆ నిబంధనలు పాటించడం లేదన్నారు.

# మున్నూరుకాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ

**త్వరలో నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు కూడా అందజేత**

**అధ్యక్ష, కార్యదర్శులు కంది శంకర్, కానవేనిశివ కుమార్**



చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురు మామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో 8,9,10వ తరగతులు చదువుచున్న మున్నూరు కాపు కుల విద్యార్థులకు మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహము ట్రస్ట్ బోర్డు కాచీగూడ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున 34మంది విద్యార్థులకు గాను నోట్ బుక్స్ పంపిణీ చేసినట్లు మండల అధ్యక్షుడు కంది శంకర్ తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ మున్నూరు కాపు కుల విద్యార్థులకు విద్యాభ్యాసం నిమిత్తం నోట్ బుక్స్‌తో బాటు త్వరలో హాస్టల్ వసతి, స్కాలర్ షిప్‌లు కూడా అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఆయా గ్రామాల కాపు సంఘు అధ్యక్షుల చేతుల మీదుగా ఈ నోట్‌బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘు మండల ప్రధానకార్యదర్శి కానవేని శివకుమార్, ఉపాధ్యక్షులు చిట్టంపల్లి శ్రీనివాస్, కార్యదర్శి ఎడ్ల రమేష్, గ్రామశాఖల అధ్యక్షులు చింతపూల అంజయ్య, తోట శ్రీనివాస్, గుండ వీరయ్య, పత్తెం వీరస్వామి, కాపుసంఘు నాయకులు చీకోటి రమణయ్య, తులాయిల సుధాకర్, గుండ సతీష్, ఆముదాల లింగయ్య, గుండ సురేష్ తదితరులు పాల్గొన్నారు. నోట్‌బుక్స్ అందజేసిన మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డు వారికి మండల కమిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్యాల మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా వంగల రమేష్

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మండల శాఖ ఎన్నికలు ఆదివారం మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో ఏకగ్రీవంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులుగా వంగల రమేష్, ఉపాధ్యక్షులుగా దూడం శ్రీశైల, వోలేపు గంగమల్లు, ప్రధాన కార్యదర్శిగా ఉత్తెం మహేష్, సంయుక్త కార్యదర్శిగా కట్కూరి మల్లేష్, కోశాధికారిగా రిజ్వాన్ సిద్దిక్, ముఖ్య సలహదారులుగా చిలుక ప్రభాకర్, ముల్క శ్రీమాన్, జువ్వాజీ చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా దుమ్మ సురేష్, చిలుక వేణుమాదవ్, భారతపు వెంకటరమణ, చిలుక క్రాంతి కుమార్, అట్ల నగేష్, తాడుక మహేష్, ఎండి. రియాజుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షులు రమేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... విలేకరుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## కమాన్‌పూర్ ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కల్వరి సువార్త సంఘం చర్చిలో పాస్టర్ స్వామిదాస్ ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ నీలం సరిత, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి హాజరై ప్రభుత్వం ద్వారా వచ్చిన కానుకలను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా వారు క్రైస్తవులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డేవిడ్, కో ఆప్షన్ మెంబర్ నక్క శంకర్, సంఘం పెద్దలు మల్లయ్య, జాషువాతోపాటు సంఘం సభ్యులున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఆదివారం చేపట్టారు. పాస్టర్ ఆర్నకొండ సుదర్శన్ క్రీస్తు సమస్త మానవాళి రక్షణ కోసం జన్మించారని, ప్రతీ ఒక్కరూ ప్రేమ, శాంతి, సమాధానం కలిగి జీవించాలని, కోపం, పగ, ప్రతికారం వీడి స్నేహభావం కలిగి జీవించాలని బోధించారు. కార్యక్రమంలో పాఠవాల నిర్వహకులు ఆర్నకొండ వినయ్ కుమార్, సౌమ్య, ఉపాధ్యాయులు భారతి, ఫర్విన్, కవిత, జోత్స్న, స్వాతి, శ్రీలత, తిరుపతి తదితరులున్నారు.

## యాష్ ట్యాంకర్ ఢీకొని వ్యక్తి మృతి

**- ఒకరికి గాయాలు**

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 25 - ప్రభాతవార్త:

యాష్‌ట్యాంకర్ ఢీకొట్టిన సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. లక్ష్మీదేవిపల్లి పోలీసుల కథనం ప్రకారం... గిరిప్రసాద్ కాలనీకి చెందిన కుంజా మల్లయ్య (50), గుమ్మడి నాగేశ్వరరావులు లక్ష్మీదేవిపల్లిలో ఓ కార్యక్రమానికి వచ్చి తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా పాల్వంచ నుంచి కోదాడ వైపునకు వెళ్తున్న యాష్ ట్యాంకర్ బలంగా ఢీ కొట్టింది. దీంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందగా, నాగేశ్వరరావుకు గాయాలయ్యాయి. మృతుడి కుమారుడు వంశీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టియుడబ్ల్యూజె పెద్దపల్లి జిల్లా కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ డబ్ల్యూడబ్ల్యూజె (143)



పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన గోదావరిఖని నమస్తే తెలంగాణ ఆర్‌సి ఎడ్ల రవీందర్ రెడ్డిని, జిల్లా కోశాధికారిగా ఎన్నికైన అక్షరం స్టాఫ్ రిపోర్టర్ సిరిమల్లె మధును, ఉపాధ్యక్షునిగా ఎన్నికైన నమస్తే తెలంగాణ రిపోర్టర్ ముచ్చకుర్తి కుమార్‌లను ఆదివారం గోదావరిఖని చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే య కోరుకంటి చందర్ ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి బొకేలు అందజేసి అభినందించారు. గోదావరిఖనికి చెందిన సీనియర్ జర్నలిస్టులు ఉన్నత పదవీలో కొనసాగడం సంతోషకరమని, వీరు మరిన్ని పదవులు పొంది జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకుడు, వార్త గోదావరిఖని స్టాఫ్ రిపోర్టర్ నాయిని మధునయ్య, రాష్ట్ర నాయకులు తగరపు శంకర్, రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ బిఆర్ఎస్ నాయకురాలు మూల విజయారెడ్డి, అనుముల కళావతి, బిఆర్ఎస్ నేతలు పిటి.స్వామి, అడప శ్రీనివాస్, దేవరాజ్, నూతి తిరుపతి, నారాదాసు మారుతి, బాలరాజు తదితరులున్నారు.

## వాజ్‌పేయి ప్రధానిగా దేశం ఎంతో అభివృద్ధి

గోదావరిఖని, ప్రభాతవార్త.



అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా దేశం ఎంతో అభివృద్ధి చెందిందని బిజెపి సీనియర్ నాయకులు మామిడి రాజేష్ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా గోదావరిఖనిలోని జిఎం ఆఫీస్ చౌరస్తాలో వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజ్‌పేయి హయాంలో ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని, కమ్యూనికేషన్ సెల్ ఫోన్ వ్యవస్థ వారి హయాంలోనే రావడం జరిగిందని అన్నారు. సింగరేణి సంస్థ నష్టాల్లో ఉన్నప్పుడు ప్రధానిగా ఉన్న వాజ్‌పేయి 660 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించి సింగరేణిని లాభాల్లోకి తెచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహావాది రామన్న, గోగుల రవీందర్ రెడ్డి, దిగుట్ల లింగయ్య, గోపగోని నవీన్ గౌడ్, మామిడి సంపత్, మచ్చ విశ్వాస్, గడపురం కల్యాణ్, వడ్డెపల్లి సదానందం, ఉప్పు సాయి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## దూళికట్టలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

ఎలిగేడు, ప్రభాత వార్త:



మండలంలోని దూళికట్ట గ్రామంలో జీజస్ మెర్సి స్కూల్ రెబల్ ప్రార్ధన మందిరంలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్ హాజరై క్రైస్తవ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ప్రేమానురాగాలతో శాంతియుతంగా జీవించాలని సూచించారు. ఈ వేడుకల్లో పలువురు క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన టి. శివమణి విద్యార్థి తాటిపల్లిలోని ప్రభుత్వ హైస్కూల్‌లో టెన్త్ చదువుతున్నాడు. కాగా శివమణి 30వ జూనియర్ నేషనల్ బేస్ బాల్ ఛాంపియన్‌షిప్ పొందగా ఈనెల 26 నుండి 30 వరకు కేరళ రాష్ట్రంలోని కొల్లంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అవకాశం లభించింది. అయితే విద్యార్థి శివమణి కేరళ రాష్ట్రంలోని కొల్లంకు వెళ్ళడానికి ప్రయాణ ఖర్చుల నిమిత్తం సింగపూర్‌లో ఉంటున్న మల్యాల మండల కేంద్రంకు చెందిన భూక్య రాజేందర్ - స్వర్ణలతలు రూ. 6వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కాగా శివమణికి రాజేంద్ర దంపతులు ఆర్థిక సహాయం అందించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌతం కృష్ణరావుతో పాటు ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## సిఎం కెసిఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ సిఎస్ఐ చర్చ్,ధరూర్ క్యాంపు క్రిస్ట్ చర్చ్,గోవిందుపల్లి ఏసురక్తం చర్చిలలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీ మణులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎస్ఐ చర్చ్‌తో చిన్ననాటి నుండి అనుబంధం ఉందని గుర్తు చేశారు.40 లక్షలతో సండే స్కూల్‌కి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.విద్య,వైద్యం,వ్యవసాయం,విద్యుత్ రంగాలలో దేశంలోనే నంబర్ వన్ తెలంగాణ అని అన్నారు.ముఖ్యమంత్రి కుల,మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాలకు సమ ప్రధాన్యం ఇస్తున్నారని,క్రిస్టమస్ వేడుకలను ప్రభుత్వపరంగా నిర్వహించుకుంటున్నామని,దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు.నేడు బిఆర్ఎస్ పార్టీతో దేశంలో తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలు దిశగా ముఖ్యమంత్రి కృషి,చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,కౌన్సిలర్‌లు కూతురు రాజేశ్,కొలగాని ప్రేమలతసత్యం,వొద్ది శ్రీలత రామ్మోహన్‌రావు, నాయకులు, సమిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాదాన్ని వ్యతిరేకిద్దాం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



మనువాదాన్ని వ్యతిరేకిద్దాం... భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం... అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తాలో మను స్మృతి పత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలోకల్లెపల్లి అశోక్, ఆర్ల సందీప్ మాట్లాడుతూ మను ధర్మ సిద్ధాంతం బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి దోపిడీ వ్యవస్థ రక్షణకై పుట్టిందే అన్నారు. మెజారిటీ ప్రజలకు సహ సిద్ధమైన వనరులను దూరం చేయడానికి తమ కర్మ, గ్రహచారం అని నమ్మించడానికి, ప్రపంచంలో మరెక్కడా లేని ఈ దుర్మార్గపు సిద్ధాంతం మన దేశాన్ని పట్టి పీడిస్తుందని, దాని దుష్పలితాలు నేటికి అనేక అసమానతలకు మూలాలుగా కొనసాగుతున్నాయని అన్నారు. అటువంటి సిద్ధాంతాన్ని అంబేద్కర్ ఆనాడే కాల్చి వేశాడని, మళ్లీ అటువంటి పరిస్తితులు రాకుండా ప్రతీ ఒక్కరూ ప్రతి ఘటించా లని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రవణ్, జిల్లా నాయకులు రామలక్ష్మి, ఎరుకల సాగర్, నవీన్, కొమురయ్య తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు జడ్పి చైర్మన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన గాజుల కనకయ్య, అక్కపాక సారమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. ముందుగా మృతి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, మంథని తెరాసా మండల అధ్యక్షుడు వేగోలపు శంకర్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు షేరు స్వామి, గట్టు రమేష్ తదితరులున్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హోలీషాలోమ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్‌గుండేటి శాంతికుమార్ శాంతి సందేశాన్ని అందించారు. ఏసుప్రభు శాంతిని కోరేవ్యక్తి అని ప్రపంచంలోఅందరూ శాంతియుతంగా జీవన సర్వే కొనసాగించాలని చెడును వదిలి మంచిని గ్రహించాలని చెబుతూ మానవాళికి దారిని చూపారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజభూంరెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్రభారతి, నరేష్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు గుడిపాటి వెంకటరమణారెడ్డి, గంగయ్య,టిఆర్ఎస్‌పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి పోరు దీక్షను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలానికి నిరసగా రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ నేడు గోదావరిఖనిలో చేపట్టే సింగరేణి పోరు దీక్షను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కాంపెల్లి సతీష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పోరు దీక్షను అన్ని ప్రజలు, కార్మికులు, రాజకీయ పార్టీలకు అతీతంగా విజయవంతం చేయాలని, ఈ దీక్షలో కేంద్రం కళ్లు తెరిపించాలని కోరారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని అటల్‌బిహారి వాజ్‌పేయ్ జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ అటల్ బిహారి విజయ్‌పేయ్ గొప్ప రాజనీతి వెత్త అని, దేశం అనేక సమస్యలు చిక్కుకున్నప్పుడు తన మేదా సంపత్తితో దేశాన్ని ముందుకు నడిపిన వ్యక్తిగా పేర్కొన్నారు. ఆయన జయంతిని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ నాలుగో వార్డు కౌన్సిలర్ చేపూరి హేమ సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు దండే రమాదేవి, పట్టణ యువమోర్చ పట్టణ అధ్యక్షులు తాడూరి శివకృష్ణ, గుంటి స్వరూప, బొడిగే సురేష్, మంచికట్ల మల్లేష్, వడ్లూరి సుధాకర్, తాడూరి రామకృష్ణ, గంగసంపత్, శ్యామల, రాకేష్, సిరిపురం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పాయ్ జయంతి వేడుకలు

కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:



దేశంలో నైతికతతో కూడిన రాజకీయాలను కొనసాగించిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పాయ్ అని కార్పోరేటర్ శ్రీనివాస్ అన్నారు.ఆదివారం వాజ్ పాయ్ 98వ జయంతి వేడుకలను తీగలగుంటపల్లిలోని 1వ డివిజన్‌లో నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ సుస్థిర పరిపాలన అందించడంలో ప్రతి రాజకీయ నాయకుడు, వాజ్ పాయ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సమర్థవంతమైన సుపరిపాలనకు శ్రీకారం చుట్టింది, వాజ్ పాయ్ ప్రభుత్వం హయాంలోనే అని తెలిపారు.మాజీ ప్రధాని వాజ్ పాయ్ అడుగుజాడల్లోనే మోడీ ప్రభుత్వం నడుస్తుందన్నారు.సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోధీ ప్రభుత్వం,దేశంలోని అన్నీ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యమంలో గడప భాస్కర్,గాండ్ల వీరేశం,సత్యం రావు,పెంచాల రాజశేఖర్,కన్నం శేఖర్, సాయి, రాజు,అఖిల్, దీపక్, సాయికిరణ్,హరిహరన్,తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కునారం రోడ్డులోని ఎబినేజర్, శాంతినగర్‌లోని న్యూ బిలీవర్ చర్చ్, బంధంపల్లి లైఫ్ యూనివర్సల్ చర్చిలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రిస మస్ శుభాకాంక్షలు తతెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మదిన పండుగను ప్రపంచ దేశాలు గొప్పగా జరుపుకుంటాయని, ఏసు క్రీస్తు ప్రేమ స్వరూపుడని పేర్కొన్నారు. సంఘ కాపరి పాస్టర్ క్రీస్తు దాసు, సురేష్, దాస్, సత్యానందం, సమ్మయ్య, కరుణాకర్, సదానందం తదితరులున్నారు. శాంతినగర్, మిషన్ హైస్కూల్, క్రిస్టియన్ కాలనీ, కెనాల్ కాల్వ, రంగంపల్లి, మెగుల్‌పురా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో మాజీ ఎ మ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర ్భంగా కేక్ కట్ చేసి పంచారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భూషనవేన సురేష్ గౌడ్, మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్, ఈట్ల వర ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ కౌన్సెల్ నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, సయ్యద్ మసర్త్, తూముల సుభాష్, తాం డూరి శ్రీమాన్, ఎండి.సర్వర్ పాషా, బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, బొంకూరి అవినాష్, దాసరి కిష్టయ్య, దొడ్డుపల్లి తిరుపతి, ఎండి. మసూద్, ఎండి.ఫిరోజ్‌ఖాన్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

రామడుగు ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని గోపాల్‌రావుపల్లి గ్రామానికి చెందిన అదిపల్లి మహేష్ గీతకార్మికుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో అతని భార్య సుజాత ముగ్గురు ఆడపిల్లలు దీన పరిస్థితి గురించి సమాచార మధ్యమాల ద్వారా విషయం తెల్సుకున్న రంగసాయిపల్లి గ్రామ ఎంపిటిసి సభ్యులు గుర్రం దేవిక రాజశేఖర్ దాతల సహాకారంతో 16 వేల ఆపద్బాందవులు ఫౌండేషన్ ద్వారా యాబైకిలోల, 2000 రూపాయల నగదు బాధిత సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ సంబరాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల,రాఘవపట్నం,లొత్తునూర్ గ్రామాల్లో ఆదివారం రోజున క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని గుడ్ న్యూస్ చర్చ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా క్రైస్తవ వక్తలు మాట్లాడుతూ క్రైస్తవం మతం కాదు,మార్గం అని,యేసుక్రీస్తు ప్రపంచానికి శాంతి సందేశం,ప్రేమ,రక్షణను గురించి సువార్తను ప్రపంచానికి తెలపడానికి దేవుడే స్వయంగా మానవ రూపంలో భూమిమీదికి అవతారించాడని,యేసుక్రీస్తు సందేశం మానవాళికి అనుసరణీయం అని అన్నారు.మానవులకు నిష్కల్మషమైన ప్రేమను పంచి,పాపమును తొలగించి,మనసును శుద్ధి చేసి,రక్షణ అనే పరివర్తన తీసుకువచ్చిన మహనీయుడు,పాపము లేని పరిశుద్ధ దేవుడు,మార్గం,సత్యం,జీవం యేసుక్రీస్తని,ఆయన ద్వారానే స్వర్గప్రాప్తి లభిస్తుందని తెలిపినారు.అనంతరం క్రిస్మస్ పాటలు,చిన్నారుల నృత్యాలు అందరినీ అలరించాయి.దుస్తుల పంపిణీ చేసి,కేక్‌కట్ చేసి,ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సహోదరీ,సహోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 98వ జయంతి ఉత్సవాలు గోదావరిఖని ప్రాంతంలో ఘనంగా జరిగాయి. బిజెపి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కోశాధికారి మంచికట్ల బిక్షపతి, జిల్లా నాయకులు రాచకొండ కోటేశ్వర్లు వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. 14వ లోక్ సభ ముగిసే వరకు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించ ఆరని, ఆయన రెండు సార్లు రాజ్య సభకు కూడా



ఎన్నికయ్యారని అన్నారు. వాజ్‌పేయి రాష్ట్రపతి ప్రణబ్ ముఖరీ చేతుల మీదుగా దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న 2015లో ప్రద ఆనం చేశారని గుర్తు చేసుకున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరు వాత వాజ్‌పేయి పుట్టిన రోజును సుపరిపాలన దినోత్సవం ప్రకటించి దేశ వ్యాప్తంగా సుపరిపాలన నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఉపాధ్యక్షులు జనగామ సాగర్, కక్షశా ధికారి తూముల వెంకటేశ్వర్ రావు, బిజెవైఎం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం శివ, దళిత మోర్చ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి చిలుముల సాగర్, అడ్డగుంటపల్లి మండల ప్రధాన కార్యదర్శి బుంగ మహేష్, చిలుకల రాజ్‌కుమార్ తదితరులున్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**పెగడపల్లి- ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా క్రిస్టమస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పాస్టర్లు యేసుక్రీస్తు జన్మదిన విషయాలను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. ప్రభుత్వం అందించిన క్రిస్టమస్ గిఫ్ట్ ప్యాక్‌లఆయా గ్రామాలలో సర్పంచ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పాస్టర్లు జాన్ మహేష్, జోసఫ్ శ్రీనివాస్, కొడిపెల్లి ప్రకాష్, ఎజ్రా, దానియేలు, దేవదత్తం, యోనా, ఇమ్మానుయోలు, బెనహర్, జక్కయ్య, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భిక్షాటకులకు పండ్లు పంపిణీ

**ధర్మపురి, ప్రభాతవార్త :**



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా బీజేపీ ధర్మపురి పట్టణశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరి నదీతీరాన భిక్షాటకులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణశాఖ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయ్ దేశ అభివృద్ధి కోసం తపించే వారని, తన జీవితం చివరి వరకు దేశభక్తితో ముందుకు సాగారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, బాకీ రాజేష్, పోగుల గుండయ్య, పానుగంటి రవి, తిరుమందాసు సత్యనారాయణ, కస్తూరి రాజన్న, పల్లెర్ల సురేందర్, మైదం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న లగ్గం పట్నాలు

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



మండల కేంద్రంలోని గోకుల్ నగర్‌లో ఆదివారం కురుమ కులస్తులు మల్లన్న లగ్గం పట్నాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా లగ్గం పట్నాలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో కురుమ కులస్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని మల్లన్న దేవుడిని వేడుకున్నారు. బుధవారం నాగవెల్లి పట్నాలు ఘనంగా జరుగుతాయని కులస్తులు తెలిపారు.

## పాత్రికేయుల అబీద్ కుటుంబానికి అండగా నిలుస్తా

**పిల్లలను చదివించే బాధ్యత తీసుకుంటా...**

**పాత్రికేయుడు అబీద్**

**సంతాప సభలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కేంద్రంలో పాత్రికేయుడు ఆబీద్ సంతాప సభ నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అబీద్ చిత్ర పటానికి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పాత్రికేయుడిగా ఆబీద్ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యత నిర్వర్తించాడు. జీవితమంతా పాత్రికేయ రంగంలోనేక గడిపాడని,ఆయన సేవలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గుర్తు చేశారు.అబీద్ కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పరంగా వ్యక్తిగతంగానైనా,పిల్లలను చదివించడం బాధ్యతగా తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

## కాలనీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఏసు క్రీస్తు జన్మదినం అయిన క్రిస్మస్ పర్వ దినాన్ని పురస్క రించు కొని యైటింక్ల యిన్ కాలనీలో క్రైస్తవ సోదరులు ఆదివారం వేడుకలను ఘనంగా జరు పుకు న్నారు. కాలనీలోని సిఎస్ఐ వేడుకలను ఘనంగా చేపట్టారు. ఫాస్ట్ రేట్ చైర్మన్ రెవరెండ్ ఎం.సుందర్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏసు క్రీస్తు జననం యొక్క ప్రాధాన్యతను, బోధనలను వివరించారు. పాపములతో నింపబడియున్న ఈ లోకంలో పాప ప్రక్షాళన కోసం ఏసు క్రీస్తు జననం ఆవశ్యకమైనదని, తన మరణం ద్వారా పాప విమోచన కలుగు చేయుట సర్వ మానవాళి కోసం ప్రాణ త్యాగం చేయుటకై పుట్టిన రోజు అని అన్నారు. సర్వమానవాళి మంచి చెడులను గ్రహించి సాధ్యమైనంత వరకు మంచి పనులకే ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా పరలోక రాజ్యాన్ని సాధించాలని బోధించారు. ఈ సందర్భంగా చర్చ్ మహిళలు, సభ్యులు పలు ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో ఫాస్ట్ రేట్ సెక్రటరీ బి.పూర్ణా కర్, కమిటీ సభ్యులు డి.అబ్రహం, జి.దేవ సహాయం, సిహెచ్.దయాకర్, కె.సుహాసిని, బి.జ్యోతి, బి.శామ్యూల్ రాజ్ తదితరులున్నారు.

## జాబితాపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామంలో ఆదివారం ఏసుక్రీస్తు ప్రపార్ధన మందిరంలో క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని స్థానిక సంఘ కాపరి కె.అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు.ఈ సందర్బంగా పాస్టర్ ప్రసంగిస్తూ ఏసుక్రీస్తు సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహానీయుడని,శత్రువులను మిత్రులుగా మార్చి,వారు శాంతి మార్గాలు పయనించేలా ప్రేమను చూపారని వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు.అనంతరం కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమం సంఘ సభ్యులు,పిల్లలు,విశ్వాసులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో తాళం వేసిన ఇంటిలో చోరి చేసిన దొంగలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన భూరికె లింగయ్య దంపతులు హైదరా బాద్‌లో ఉంటున్న తన కుమారుడి వద్దకు 8 రోజుల క్రితం వెళ్లగా,వారి ఇంటిలో ఈనెల ఆదివారం 18వ తారీఖున దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడి విలువైన వస్తువులు,నగదుతో పాటు 6 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లు స్థానికుల కథనం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

లోక బాంధవుడు ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని సింగరేణి జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర వైఎస్సార్ టిపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి జిమ్మిబాబు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్టేడియం వాకర్స్ టీం సమక్షంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దాసరి రఘు, పూర్మ శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, బాలరాజ్‌కుమార్, శ్రీహరి, కోట రఘు, నీడ రమేష్, దీటి శ్రీనివాస్, నామని శ్రీనివాస్, గడ్డం రాజు, పెగడ కుమార్, సత్యం, రవి తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

క్రిస్మస్ వేడుకలను డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీం పట్నం మండలాల్లో క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కాగా పట్టణంలోని స్థానిక మిషన్ హాస్పిటల్ చర్చిలో, గ్లోరియాస్ చర్చి, పలు చర్చిలలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇల్లెందుల రాజు ఆధ్వర్యంలో మిషన్ హాస్పిటల్ చర్చిలో డా.హెప్సిబ, డా.జాకబ్ కిరణ్‌కుమార్‌ల సమక్షంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా



చర్చిలో, హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో చర్చి ఫాదర్, కాంగ్రెస్ నాయకులు ఆంధె మారుతి, నాయకులు లక్ష్మణ్, సంతోష్, సతీష్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో...

మండల కేంద్రంలోని కర్నూల్ నిబంధన చర్చిలో పాస్టర్ అపోస్టల్ ఆధ్వర్యంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పేద ప్రజల కోసమే ఏసు జన్మించాడాని ఏసు తన బాధలను, ప్రజల బాధలను ఆరోగ్యాలను కాపాడుతూ ఉన్నాడని తెలిపారు. ఈకార్య క్రమంలో కొమ్ము ప్రకాష్, మనిరత్నం, సునీల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సహాయ చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

మంథని - ప్రభాతవార్త




సహాయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని పలువురికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించటానికి గాను వారి ఆదివారం హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించారు. సహాయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టుతామని అధ్యక్షుడు మేడగోని వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొడ్డు సతీష , కార్యదర్శి బుద్దార్తి సతీష్‌కుమార్, కోశాధికారి కొమురోజు సురేశ్, డైరక్టర్స్ రాపర్తి అఖిల్, రంజిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాదచారికి ఏది దారి...?

### -ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### -మొద్దు నిద్రలో అధికారులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఫుట్ పాత్‌లతో పాటు రోడ్డును వ్యాపారులు ఆక్రమించుకోవడంతో పాదచారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెట్‌పల్లిలో కొత్తబస్టాండ్ నుంచి బస్‌డిపో వరకు బ్యాంకులు, హాస్పిటల్స్, హోటల్స్ వారు ఈ ప్రాంతాలలో వ్యాపారులు కాలిబాటలు ఆక్రమించుకుంటే చిరువ్యాపారులు రోడ్డును ఆక్రమిస్తూ ఉన్నారు. వీధి వ్యాపార సముదాయాలను రోడ్డుపైనే చిందరవందరగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌పాత్ ఆక్రమిస్తూ సాధారణ పౌరుల నడకను నరకప్రాయంగా చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకుంటూ ఫుట్‌పాత్ ఆక్రమణ తొలగించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్న కింది స్థాయి అధికారులు ఆదేశాలు బుట్టదాఖలు చేస్తున్నారు. బస్ స్టాండ్ ఏరియా, పాత బస్టాండ్ ఏరియా, ఆయా ప్రాంతాల్లో తలెత్తుతున్న ట్రాఫిక్ ఇబ్బందులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించిన జువ్వాడి

మల్లాపూర్- ప్రభాతవార్త :

టిపిసిసి డెలిగేట్ ఎలాల జలపతిరెడ్డి సోదరుడు ఎలాల రాజిరెడ్డి ఆనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను ఆదివారం కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పరామర్శించారు. అనంతరం ఆనారోగ్యంతో బాధపడుతున్న గడ్డం రాజరెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట టిపిసిసి డెలిగేట్ ఎలాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, మల్లాపూర్ ఎంపిటిసి-2 సత్తమ్మ మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ సుంకెటి నారాయణరెడ్డి, వెంపేట లక్ష్మారెడ్డి, ఎలాల లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, మెట్‌పల్లి యువజన పట్టణాధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, నాయకులు అమృతరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాన్‌కీ బాత్ కార్యక్రమంను వీక్షించిన బిజెపి నాయకులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిర్వహించినటువంటి మాన్ కీబాత్ కార్యక్రమంను పట్టణంలోని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు పూదరి అరుణ నివాసంలో టివిలో ప్రత్య క్ష ప్రసారం ద్వారా బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల



రమేష్, పూదరి అరుణ, నాయకులు సుంకెట విజయ్, కలాలి రాజరెడ్డి, మొగిలిపాక రాజయ్య, పుల్ల సౌజన్య, కలికోట శ్రీకాంత్, బొడ్ల గౌతమ్, విజయ్, తదితరులు ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధాని మోడీ సూచించిన మార్గదర్శకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. పేద ప్రజా సంక్షేమం కోసం ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారాని వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## పండుగలను అందరం సంతోషంగా జరుపుకోవాలి

### -ఎంపిపి జాజాల భీమేశ్వరి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



పండుగలను అందరం సంతోషంగా జరుపుకోవాలని ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని ఎంపిపి జాజాల భీమేశ్వరి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు డబ్బా, వర్షకొండ, వేములకుర్తి, యామాపూర్, తిమ్మాపూర్, తండా, గోధూర్ గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి వేడుకల్లో ఎంపిపి భీమేశ్వరి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మానవాళి పాపాలను తొలగించుటకు ఏసుప్రభు ఈ లోకంలోకి వచ్చాడని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను అందరం కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న చర్చిలను విద్యుత్ కాంతులతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. ఉదయకాలం నుండిప్రత్యేక ప్రార్థనలు క్రైస్తవులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత, మండల కో ఆప్షన్ సభ్యులు చినా న్రెడ్డి, ఎంపిటిసి దేశెట్టి కాంతి జీవన్, పాస్టర్లు బలిపీఠం, గిద్యోను, జోసెఫ్, బాబురావు, ఉత్తమ్, క్రైస్తవ భక్తులు, డా.శ్రీధర్, పురుషోత్తం, కర్ణకర్, ఏసురత్నం, సౌభాగ్యమ్మ, మేరీ, ఏసుకళ, దయమని, పద్మ, కీర్తన, రూతు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి సుందర చైతన్యనంద స్వామి జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీకృష్ణ మందిరంలో స్వామి సుందర చైతన్య నంద స్వామి 72వ జన్మదినం సందర్భంగా ఆలయ చైర్మెన్ మైలారపు లింబాద్రి దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి పాద పద్మాలకు పంచా మృతాభిషేకంను, పుష్పా భిషేకంను వేదపండితులు ఆదివారం నిర్వహించారు. కాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా శ్రీకృష్ణ వేద పారాయణం, 108 అష్టోత్తర నామావళి, భజన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ మైలారం లింబాద్రి, సభ్యులు రాగ దయానందు, కట్కం శంకర్, చక్రధరి, జలంధర్, మట్టేరి రాజమౌళి, భూమేశ్వర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పాయ్ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ / మల్లాపూర్ - ప్రభాతవార్త :



భారతదేశ మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారీ వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిజెపి శ్రేణులు ఆదివారం పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పదవిని తునప్రాయంగా వదులుకుని ప్రజలకు సేవ చేసిన గొప్ప నాయకుడు వాజ్‌పాయ్ అని కొనియాడారు. వాజ్‌పాయ్ సూచించిన మార్గదర్శకంలో బిజెపి శ్రేణులు అడుగులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, పూదరి అరుణ, నాయకులు మన్నె గంగాధర్, పుల్ల సౌజన్య, సుంకెట విజయ్, పిన్నంశెట్టి గంగాధర్, మిట్టపల్లి కృష్ణమూర్తి, కలికోట శ్రీకాంత్, బొడ్ల గౌతమ్, భీమనాతి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో...

భారతదేశ మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారీ వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిజెపి శ్రేణులు ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, నాయకులు ఎర్ర లక్ష్మి, స్వామి, ఎర్ర రాజు, సికిందర్‌గౌడ్, పడాల గంగారాజం, శ్రీనివాస్, దశగౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు అనుగ్రహం అందరికి కలగాలి

**- సమాజానికి మంచి జరగాలని ప్రార్థనలు చేయాలి**
**- మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



యేసుక్రీస్తు అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలని మానవాళికి ప్రేమ, కరుణ, దయ, జాలి, శాంతిమార్గం చూపిన మహానీయుడు యేసుక్రీస్తు అని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లోని బేతేలు చర్చి, ముత్యాలమ్మ వాడలోని హెబ్రోన్ చర్చి, ఎరుకలగూడెంలోని ఎలిషా చర్చిలో ఆయన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులతో కలసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యేసు ప్రభువు ఆశీస్సులతో అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నియోజక వర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేవిధంగా యేసుక్రీస్తు దీవించాలన్నారు. మంథని నియోజకవర్గంలోని క్రిస్టియన్ సోదరులందరికి ప్రభుత్వ కానుక అందేవిధంగా సంబంధిత అధికారులు చూడాలని కేవలం ఒక వర్గానికి చెందిన వారికి ప్రభుత్వ కానుకలు ఇవ్వటం విచారకరమన్నారు. క్రిస్మస్ పండుగ అందరు కలసి చేసుకుంటారని అలాంటిది ప్రభుత్వ అధికారులు క్రిస్టియన్ సోదరులందరికి ప్రభుత ్వ కానుక అందించాలన్నారు. దీనిలో రాజకీయం చేయటం సరికా దన్నారు. ప్రభుత్వ కానుకలు అందించటంలో అధికారులు చూపిన నిర్లక్ష్యంతో చాలామంది క్రిస్టియన్ల మనోభావాలు దెబ్బతే అవకాశాలు ఉంటాయన్నారు. మరోసారి ఇలాంటి వివక్ష జరుగకుండా అధికారులు చూడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్థవ మతపెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార ్యక్రమంలో హెబ్రోన్, ఎలిషా చర్చి ఫాస్టర్లతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, ముని ్సపల్ కౌన్సిలర్లు పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, నాయకులు నూకల బానయ్య, జంజర్ల శేఖర్, అజీంఖాన్,మంథని సత ్యం, మద్దల రాజయ్య, కుడుదుల వెంకన్న, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ పాల్గొన్నారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ధన్యవాదాలు తెలిపిన సహకార సంఘాల ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగాలకు హెచ్ఆర్ పాలసీని జీవో నెంబర్ 44ను విడుదల చేసిన సందర్భంలో మన రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అయ్యోరి తిరుపతి ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాల టిఆర్ఎస్‌కెవి డైరెక్టర్ వేణు ఉద్యోగులు యూనియన్ జనరల్ సెక్రెటరీలు,అఫిజ్ సాగర్‌రావు, రామ్,సుధాకర్‌రావు, రవీంధర్, టిఆర్ఎస్ కెవి డైరెక్టర్ వేణు,సీఈవోలు,సిబ్బంది శివకుమార్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

జగిత్యాల,ప్రభాతవార్త :



పదవ తరగతి 1987-1988 బ్యాచ్‌కు చెందిన విద్యా ర్థినిల అపూర్వ సమ్మేళనం కొండగట్టులోని బృందా వన్ రిసార్ట్‌లో ఆహ్లాద కరంగా జరిగింది.35 సంవ త్సరాల క్రితం విడిపోయిన విద్యార్థినిల బృందం వివిధ ప్రాంతాలలో స్థిరపడి ఈ రోజు కలుసుకొని రోజంతా ఆట పాటలతో గడిపారు.ఒకరి గురించి ఒకరు తెలుసుకుంటూ సందడిగా సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఆనాటి టీచర్లు సత్యమ్మ,ఇందిర,కమల విజయలక్ష్మి,మంజూలవాని,విద్యార్థినిల బృందం పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పాయి జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని 17 వార్డులో మాజి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయి 98వ జయంతి వేడుకలను మాజి మున్సిపల్ చైర్మన్ అడెపు రవీందర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం మాజి మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వాజ్‌పాయి చేసిన సేవలను స్మరించుకోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం రాజు,కౌన్సిలర్ గూడురి భాస్కర్,చేనేత సెల్ జిల్లా కన్వీనర్ నాగుల శ్రీనివాస్,గాజుల వేణు, రాజు, అనంద్ బాబు,గుండెల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

## బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా నరేష్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా బ్రహ్మండబేరి నరేష్ నియమి తులయ్యారు.ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.సంఘం బలోపేతానికి కృషి చేయా లని నరేష్‌కు సూచించారు.నాపై నమ్మకంతో ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహి స్తానని, నాకు అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్‌కు నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యాన్ పట్టుకున్న పోలీసులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

శనివారం రోజు తెల్లవారు జామున చిగురుమామిడి మండలంలోని రామంచ వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న సమాచారం మేరకు హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్ ఒదయ్య, సిబ్బంది బిక్షపతిలు కలిసి వెళ్ళి సంఘటన స్థలంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న వ్యాన్ యజమాని హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి రాజశేఖర్‌గా గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని ఎస్సై డి సుధాకర్ తెలిపారు. వ్యాన్‌ను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్సై అభినందించారు.







## యేసుక్రీస్తు బోధనలు ఆచరించదగినవి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



యేసుక్రీస్తు బోధనలు మానవులందరు ఆచరించదగినవని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం క్రిసమస్ పండుగ సందర్భంగా స్థానిక సియోను ప్రార్థనా మందిరంలో జరిగిన క్రిస్‌మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, కరుణ,ప్రేమ విలువలను ప్రపంచానికి చాటిన యేసుక్రీస్తు బోదనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేశాయన్నారు. రోజురోజుకు మానవీయ విలువలు తగ్గిపోతున్న నేటి కాలంలో క్రీస్తు బోదనలు ఆచరణీయమన్నారు. అదేవిధ:గా యేసుక్రీస్తు దీవెవనలు ప్రజలందరికి ఉండాలన్నారు. అనంతరం కేక్‌కట చేసి స్వీట్లుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి పాపారావు, కోఅప్షన్ సభ్యురాలు అంకరి పద్మజ కుమార్,ఫాస్టర్లు వల్లూరి ప్రభాకర్, సంఘం పెద్దలు అంకరి కుమార్,, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్‌కుమార్, అందె రమేశ్, రణవీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబి కంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించండి

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఎన్‌సిసి ఓబి కాంట్రాక్టు కార్మికుల సమస ్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఎన్‌సిసి కంపెనీ మేనేజర్ ప్రభాకర్‌కు రచ్చపల్లి సర ంచ్ కనవేన శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ ఓబి కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ జివో ప్రకారం హైపవర్ కమిటీ ఆమోదం మేరకు సమానపనికి సమాన వేతనాలతో పాటు చట్టబద్ద ప్రకారం హక్కులు పరిష్కరించటం లేదని ఆయన పేర్కొన్నారు, వీటిని వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పూదరి సత్యనారాయణ, దాసరి రాజలింగు, కసారబోయిన బాస్కర్, బుర్ర ముత్యాలు, మేడగోని రాజయ్య,సింగనవేన కుమార్, మల్లేశ్, గొర్రె రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యునిగా ఈఓ వేణుగోపాల్

జగిత్యాల,ప్రభాతవార్త :

దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యనిర్వాహణాధికారుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యునిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఈఓ పి.వేణుగోపాల్ శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రస్తుతం ఆయనే కరీంనగర్‌లోని వీరాంజనేయ స్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారిగా,జగిత్యాల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న కార్యనిర్వహణాధికారుల సమస్యలపై నూతనంగా ఎన్నుకోబడిన సంఘం పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆదర్శనీయుడు అటల్ జీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించడంలో ప్రతి రాజకీయ నాయకునికి అటల్ బిహారి వాజ్‌పాయ్ ఆదర్శనీయుడని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు. మండలంలోని



పోరండ్ల గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ జయంతి వేడుకలను మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ.... భారత దేశ సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. అణుపరీక్షలు నిర్వహించి భారత దేశ అణుశక్తిని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేశారని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చడం తో ఆయన జయంతి రోజును జాతీయ సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. సిద్ధాంతాలతో ముడిపడి ఉన్నటువంటి పార్టీకి చిరస్మరణీయ సేవలందించి రాజకీయ పితామహుడిగా పేరుగాంచరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు మాడిశెట్టి సత్యనారాయణ, పరాకుల చుక్కయ్య, కిన్నెర సతీష్, మాడిశెట్టి వెంకటేష్, రాజు, బూత్ కమిటీ అధ్యక్షులు వెలుగు మధు, చింతల సంపత్ రెడ్డి, తణుకు సత్యనారాయణ, తొడెంగ మహేష్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన ఆలయ అభివృద్ధికి విరాళాల వెల్లువ

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో జీర్ణోద్ధారణ అయిన తర్వాత నూతన ఆలయ అభివృద్ధి కోసం నిర్మిస్తున్న ఆలయానికి



దాతల నుండి విరాళాలు వెల్లువెత్తుతున్నాయని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం పట్టణానికి చెందిన పొనగంటి రవి కుమార్ పాపయ్య రూ.10116, ఆకుల కిషన్ రూ.1016 ఆలయ అభివృద్ధికి కోసం విరాళాలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అభివృద్ధి కోసం వారు విరాళాలు ఇచ్చి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహణ కార్యదర్శి ఆకుల రాజేందర్, పొనగంటి శంకరయ్య, గాండ్ల సంపత్, ఆకుల కిషన్ తదితరులు పాల్గొన్నారు. సహకరించిన వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ స్వామివారిని నిర్వాహకులు ప్రార్థించారు.

## అన్ని మతాలకు సమానత్వం కల్పిస్తున్న ఏకైక సిఎం కేసీఆర్

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్రంలో అన్ని మతాలకు సమానత్వం కనిపిస్తున్న ఏకైక సిఎం కేసీఆర్ అని చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ అన్నారు. క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా ఆదివారం మల్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తున్న కేసీఆర్ నిరుపేద క్రిస్టియన్ల కుటుంబాలకు పండుగ కానుకలతో పాటు వారి సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా క్రిస్టమస్ కేక్‌ను కత్తిరించి

## మద్యానికి బానిసై పెట్రోల్ పోసుకుని యువకుడు ఆత్మహత్య

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన ఒలపు గణేష్(33) అనే యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ చిరంజీవి కథనం ప్రకారం.... నూకపల్లి కి చెందిన గణేష్‌కు పెళ్లి కాలేదని, మద్యానికి బానిసైన సదరు యువకుడు నిత్యం తాగుతూ ఇతరులతో గొడవపడుతూ ఇంట్లో కూడా గొడవ చేసేవాడని, కూలికి పోయి వచ్చిన డబ్బులను కూడా తీసుకెళ్లి మద్యం తాగుతుం డేవాడని, శనివారం రాత్రి సమయంలో గణేష్ ఒంటిపై కిరోసిన్ పోసుకుని మంటలతో అరుపులు వేయడం వల్ల అతని తల్లి వెంటనే వెళ్ళి స్థానికులకు తెలిపి అంబులెన్స్‌లో జగిత్యాల ఆసుపత్రికి తరలించగా ఆదివారం ఉదయం చికిత్స



పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు ఆదివారం మృతుని తల్లి దేవక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోలంపల్లిలో కేంద్ర పథకాలపై ప్రచారం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్తీ సంపర్క్ అభియాన్‌లో భాగంగా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు. దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి కనకం అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బస్తీ సంపర్క్ అభియాన్ జిల్లా కో కన్వీనర్ జాడి బాలారెడ్డి హజరై దేశ ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను అందించారు. సిఎం కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీలు వైఫల్యాల కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. జాడి బాలారెడ్డి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నేతృత్వంలో సంస్కరణలు ద్వారా పేదవారికి, మధ్య తరగతి వారికి సంక్షేపతకాలు అందిస్తున్నటువంటి గొప్ప వ్యక్తి నరేంద్ర మోదీ అని అన్నారు. కరోనా వ్యాక్సినేషన్ బియ్యం దేశంలోని 80 కోట్ల జనాభాకు ఉచిత రేషన్ 2023 సంవత్సరం డిసెంబర్ వరకు పంపిణీ ఘనత నరేంద్ర మోదీదేనన్నారు. ఉపాధి హామీ నిధులు పంచాయతీలకు 15 ఫైనాన్స్ నిధులు గ్రామ పంచాయతీలకు మంజూరు చేయడం వలన గ్రామాలలోని గ్రామ పంచాయతీలు నడుస్తున్నాయంటే కేంద్రప్రభుత్వ పథకాల ద్వారానే తెలిపారు. తెలంగాణ సిఎం కేసీఆర్ హుజురాబాద్‌లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన దళిత బంధు రాష్ట్ర వ్యాప్తంగా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్‌ను గద్దె దించేందుకు దళితులు ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్ గౌడ్, తాళ్ళపల్లి రాజు, కిన్నెర అంజి, ఎలుకపల్లి రాజ్‌కుమార్, జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యులు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూరెళ్ళ అమృతమ్మ ఆదివారం మృతి చెందగా, సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతురాలి ఇంటికి వెళ్ళి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి కుమారులకు 2వేల రూపాయలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఆయన వెంట గట్టు కుమారస్వామి, పైడిమల్ల శ్రీనివాస్, బొంగోని ఎల్లయ్య, ఉయ్యాల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలలో



ఆదివారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, దేశిని కోటి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

**-- మన్ కీ బాత్ వీక్షించిన జమ్మికుంట బిజెపి శ్రేణులు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని 182 పోలింగ్ బూత్ అధ్యక్షులు గట్టు రాకేష్ శక్తి కేంద్రం ఇంచార్జీ ఇటుకల స్వరూప ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారత



రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ అటల్ జీ ఒక ఆదర్శం అధికారం కంటే ఆదర్శాలు గొప్పవని నిరూపించిన త్యాగశీలి, ప్రధాన మంత్రి సడక్ యోజన ద్వారా ప్రతి పల్లెకు రోడ్డు నిర్మాణం చేపట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ అటల్ పెన్షన్ యోజనద్వారా పేదలకు వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, ఇటుకల స్వరూప, సట్ల సునీల్, గట్టు రాకేష్, పెద్ది సంతోష్, హరికుమార్, రాజేష్, నితిన్, అంజి, రంజీత్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధానీ వాజ్‌పేయ్ జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని గ్రామ గ్రామాన మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ వాజ్‌పేయ్ జయంతి వేడుకలు మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చల్లూరు గ్రామంలో మన దేశ ప్రధాని మోదీ మన్‌కీ బాత్ చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా నేతలు నర్సింహ రాజు, బత్తిని నరేష్, సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్, బిజెవైఎం మండల అధ్యక్షులు గోపినాథ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా అయ్యప్ప స్వామి రథోత్సవం

- అయ్యప్ప స్వామి శోభయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి
- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్





**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అరట్టు(రథోత్సవం) ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పూజల్లో చివరి రోజు రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా ఏర్పాటు చేసి స్వామివారిని కన్నుల పండుగ వలె అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరై స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈటల రాజేందర్ వెళ్ళిన తర్వాత ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి గుమ్మడికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ శోభ యాత్ర జమ్మికుంట పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. ఇంటి ఇంటికి గడపగడపకు అయ్యప్ప స్వామి నినాదాలతో పట్టణం దద్ధరిల్లింది. మహిళలు మంగళహారతులతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయడం కనిపించింది. ఈ శోభయాత్ర జమ్మికుంట అయ్యప్ప స్వామి గుడి నుండి పట్టణంలోని వెంకటాద్రి నగర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు కొనసాగింది. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను వెంకటేశ్వర స్వామి కోనేరులో చక్రస్నానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, స్వామివారి ఉత్సవ విగ్రహాలకు కోనేరులో చక్రసాన్నం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకాల రమేష్, ప్రముఖ వ్యాపారులు ముక్క అతిథురగుప్త గురుస్వామి, జయేందర్, వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ, ధరణి సమస్యలపై 27న మహా ధర్నా

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు,రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ హామీ, వెంటనే అమలు చేయాలని,బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు.రైతు రుణమాఫి, ధరణి సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 27న మంగళవారం కరీంనగర్‌లోని కలెక్టరేట్ వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.జిల్లాలోని రైతులు,బిజెపి శ్రేణులు అందరూ తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాలుగేళ్ల కాలమైన రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేని కేసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి, రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని,ధరణి వల్ల అనేకమంది రైతుల భూ సమస్యలు పరిష్కారం కాకుండా పోతుందని తెలియజేశారు. ఈ ధర్నాలో ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అదివారం జిల్లా కేంద్రంలో చర్చిల వద్దకు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.చర్చిలో పార్ధనాలు నిర్వహించారు.అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకంక్షలు తెలుపుకున్నారు.హేర్మన్ గోస్పెల్ చర్చ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హాజరయ్యారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదంర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని పండుగలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.బడగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏసుదాస్,తదితరులు పాల్గొన్నారు.

# జూటా మాటల నరేంద్ర మోడీకి పోరు దీక్ష ద్వారా సమాధానం చెప్పాలి

- కాంట్రాక్టర్ వస్తే తన్ని తరిమేస్తాం - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్







**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జూటా మాటలు మాట్లాడి ప్రజలకు అసత్య సంకేతాలు ఇస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడిన ఎమ్మెల్యే చందర్ నరేంద్ర మోడీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేట్ పరం చేయమని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఈ రోజు సింగరేణి బొగ్గు గనులను ఓపెన్ టెండర్ విధానాన్ని ఎలా పెడ్తుందని అన్నారు. సింగరేణి సంస్థలో 51శాతం వాటా కలిగి ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కాదని 49శాతం మాత్రమే వాటా కలిగి ఉన్న కేంద్ర ప్రభుత్వం ఎలా ప్రైవేట్ పరం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. సింగరేణి సంస్థకు చెందిన నాలుగు బొగ్గు గనులు ఎలా బహిరంగ వేలం ద్వారా ప్రైవేట్ పరం చేస్తుందని, ఇందులో భాగంగా కోయగూడెం బొగ్గు బ్లాక్ ఏ విధంగా ఆరోరా కోల్ పీల్డ్ కంపెనీకి అప్పగించారని ఆయన కేంద్రాన్ని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉన్న సింగరేణి బొగ్గు గనులను తీసుకున్న కాంట్రాక్టర్లను తన్ని ఎల్లగొట్టడానికి సింగరేణి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే చందర్ పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ కోల్ ఇండియా చరిత్రలోనే అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఉత్పత్తి లక్ష్యాలను ఏపటికాపుడు అధిగమించి వేల కోట్ల రూపాయలు లాభాలను అర్జిస్తుందని ఆయన తెలిపారు. ఇటీవల ఇక్కడి ఆర్ఎఫ్‌సిఎల్ (రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్)ను జాతికి అంకితం చేయడానికి రామగుండం వచ్చిన సందర్భంగా జరిగిన బహిరంగ సభలో నరేంద్ర మోడీ మాటలు పూర్తిగా జూటాగా ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేకుండా ఉందని, వాస్తవాన్ని ప్రజలు, కార్మిక వర్గం గుర్తించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం పచ్చగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అబద్ధాలు చెప్పి చిచ్చు పెట్టే విధానాలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే పోరు దీక్షలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని, పోరు దీక్షను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే చందర్ పిలుపునిచ్చారు.

## ఏసుక్రీస్తు సందేశం మానవాళికి అనుసరణీయం

- క్రిస్మస్ వేడుకల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి
- జగిత్యాల చర్చిలో క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేసి, క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ ధరూర్ క్యాంపు చర్చిల్లో క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి క్రైస్తవులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచానికి శాంతి సందేశం,ప్రేమ మార్గం,బోధించారు. యేసుక్రీస్తు సందేశం మానవాళికి అనుసరణీయం అన్నారు. మానవులకు నిష్కల్మషమైన ప్రేమను పంచి,మనసును శుద్ధి చేసి పరివర్తన తీసుకువచ్చిన మహనీయుడు యేసుక్రీస్తు అని ఎమ్మెల్సీ కొనియాడారు. ఎమ్మెల్సీ వెంట జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పిసిసి సభ్యులు గిరినాగభూషణం,బండ శంకర్ తదితరులు ఉన్నారు.



# పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టేందుకు కేంద్రం కుట్ర

మొదటి పేజీ తరువాయి...




**గోదావరిఖని, ప్రభాతవార్త:** పచ్చగా ఉన్న తెలంగాణలో కేంద్రంలో ఉన్న బిజెపి చిచ్చు పెడుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం పట్ల నిరసనగా వెంటనే బొగ్గు బ్లాక్‌లను సింగరేణి సంస్థ అప్పగించాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం పోరు దీక్షకు కూర్చుంటారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం నాడు విలేకరుల సమావేశం ఏర్పానటు చేసి మాట్లాడారు. సింగరేణి పోరు దీక్షకు ప్రజలు, కార్మిక వర్గమంతా పార్టీలు, యూనియన్లకు అతీతంగా మద్ధతు తెలిపి విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. తెలంగాణకు కొంగు బంగారమైన సింగరేణిని ప్రైవేటీకరించేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. బొగ్గు బ్లాక్‌లను వేలం వెయ్యొద్దని, రాష్ట్ర ప్రభుత్వానికే కేటాయించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్రానికి పలు మార్లు లేఖలు రాసిన పెడచెవిన పెట్టిందని విమర్శించారు. సమావేశంలో నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు, కార యకర్తలు పిటి.స్వా మి, ఐలి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, చెరుకు బుచ్చిరెడ్డి, దీటి బాలరాజు, తానిపర్తి గోపాల్ రావు, వంగ శ్రీనివాస్ గౌడ్, రఫీక్, పర్లపల్లి రవి, బాల రాజ్‌కుమార్, గణ్మకుల తిరుపతి, కల్వాల సంజీవ్, చెలుకరలపల్లి శ్రీనివాస్, బొడ్డు రవీందర్, జెవి రాజు, మెతుకు దేవరాజు, నూతి తిరుపతి, అనుముల కళావతి, హమీద్, దాసరి ఎల్లయ్య తదితరులున్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండలంలోని వివిధ గ్రామాలలో క్రిస్మస్ పండుగ వేడుకలను ఆదివారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్టియన్ సోదర సోదరీ మణులకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రపంచానికి ప్రేమ కరుణ ఆప్యాయతలు నేర్పించిన గొప్ప వ్యక్తి యేసుక్రీస్తు అని, ఆయన జన్మించిన రోజు సందర్భంగా ఈ క్రిస్మస్ పండుగను జరుపుకోవడం చాలా సంతోషకరం అని క్రైస్తవులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ స్వరూపారాణి, జడ్పీటీసీ మీనయ్య తదితరులు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# చందుర్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండలంలోని మూడపల్లి, మల్యాల, సనుగుల, చందుర్తి, ఎన్గల్ తదితర గ్రామాలలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ఆది శ్రీనివాస్ జడ్పిటిసి నాగం కుమార్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీ జడ్పీటీసీ పొద్దుపొడుపు లింగారెడ్డి, నాయకులు గసికంటి ప్రభాకర్, దారం హనుమంతరెడ్డి, గోలి నరసింహారెడ్డి, బండారి శేఖర్, పాస్టర్లు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణం తిప్పాపూర్ ఫేయిత్ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, లోక కళ్యాణం జరగాలని ఆయన వేడుకున్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అక్కనపెల్లి నరేష్, పాస్టర్లు, తదితరులు ఉన్నారు.




# అభివృద్ధే ధ్యేయంగా బిఆర్ఎస్ పాలన

**నల్లబెల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త** రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నసుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో ఆదివారం స్థానిక సర్పంచ్ చింతపట్ల సురేష్ అధ్యక్షతన పదిలక్షల రూపాయల వ్యయంతో మంజూరి అయిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్గత రోడ్లకు బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్దపీట వేస్తున్నారని దీనికి నిదర్శనమే అన్ని గ్రామాలలో రోడ్లు ఏర్పాటు చేయడం అన్నారు. అనంతరం ఆమె పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, ఉపసర్పంచ్ సంధ్యారాజ్‌కుమార్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమన్న, నాయకులు గందె శ్రీనివాస్‌గుప్తా, మామిండ్ల మోహన్‌రెడ్డి, విడియాల ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.



# పరిహారం ఇచ్చేవరకు కన్వేయర్ బెల్టుపనులు సాగనివ్వం

**-కన్వేయర్ బెల్ట్‌లో భూములు కోల్పోయిన పరిహారం రాలేదు -పిఎన్‌లో పేర్లు రాలేదని తెలిపిన పట్టించుకోని అధికారులు -న్యాయం చేయాలని గిరిజన రైతుల వేడుకోలు**



**మల్హార్‌రావు, డిసెంబర్ 25, ప్రభాతవార్త** కన్వేయర్ బెల్ట్ నిర్మాణంలో కోల్పయిన తమ భూమికి పరిహారం ఇచ్చేంత వరకు కన్వేయర్ బెల్ట్ పనులు సాగనివ్వమని కన్వేయర్ బెల్ట్ పనులు తీవ్రంగా అడ్డుకుంటామని కాపురం గ్రామ ఆదివాసీ భూనిర్వాసితులు శీలం లలిత, శీలం లక్ష్మయ్య, శీలం లక్ష్మి, శీలం రమేష్ హెచ్చరించారు. రెవెన్యూ, జెన్‌కో అధికారులు మోకాపై పరిశీలించి అనర్హులు కాజేసినా పరిహారాన్ని రికవరీ చేసి అర్హులైన తమకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని లేదంటే బెల్టు నిర్మాణం పనులకు తీవ్రంగా అడ్డుకుంటామని హెచ్చరించారు.

## పెట్టిన ఖర్చు ఎంత...

**- వచ్చే ఓట్లు ఎన్ని....**

**- లెక్కలు వేసుకుంటున్న అభ్యర్థులు**

**చందుర్తి, ప్రభాతవార్త :** శనివారం జరిగిన సెస్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్తులు పెట్టిన ఖర్చెంత... వచ్చే ఓట్లు ఎన్ని అనే లెక్కల్లో నిమగ్నమయ్యారు. మండలంలో 6000 ఓట్లు ఉండగా 3000 మంది ఓటర్లకు డబ్బులు పంపిణీ చేశారు. ఒక్కొక్క ఓటరుకు వెయ్యి రూపాయల చొప్పున పంపిణీ చేయగా పంపిణీ చేసిన పైసలకు ఓట్లు వస్తాయా అనే సందిగ్ధంలో పడ్డారు. మండలంలో సెస్ డైరెక్టర్ స్థానానికి నలుగురు అభ్యర్థులు పోటీ పడగా ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎసన అభ్యర్తులు పెద్ద ఎత్తున ఓట్లకోసం డబ్బులు పంపిణీ చేశారు. సోమవారం ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉండగా ఎన్ని ఓట్లు వస్తాయో అనే లెక్కల్లో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా అభ్యర్థుల ఓట్ల కోసం ఖర్చు చేసిన పైసల లెక్కల్లో నిమగ్నమయ్యారు.

## ఘనంగా అటల్ బిహార్ వాజ్‌పాయ్ జయంతి వేడుకలు



**భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త** మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహార్ వాజ్‌పాయ్ 98వ జయంతి వేడుకలు బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పాయ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణుక, స్రవంతి, కక్కెర్ల కార్తీక్, ఆసం సురేష్, మచ్చవిష్ణు, ఆవుల తిరుపతి, రసకట్ల సందీప్, కంచం రమేష్, కోడెం సాయికుమార్ తదితరులు పాల్గోన్నారు.

## ఇరుముడులతో తరలిన అయ్యప్ప భక్తులు



**చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త** అయ్యప్పస్వామి భక్తులు ఇరుముడులతో ఆదివారం శబరికి తరళివెళ్లారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఆలయం వద్ద గురుస్వామి గొడిశాల సురేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపి ఇరుముడులు కట్టుకున్నారు. అనంతరం అయ్యప్పమాలదారులు శబరిమలకు తరళివెళ్లారు. ఈ పూజా కార్యక్రమాల్లో గొడిశాల మల్లయ్య, భవాణి, భవాని, రజిత, కవిత, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు మానవుడై అవతరించిన రోజు

**మహాముత్తారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త** దేవుడు మానవుడై అవతరించిన రోజు క్రిస్మస్ అని, అత్యంత భక్తిశ్రద్ధలతో పారవశ్యంతో జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ప్రపంచంలోని క్రైస్తవులంతా మనస్ఫూర్తిగా సంతోషంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పర్వదిన వేడుకలని క్రైస్తవ మత పెద్దలు అన్నారు. మండలంలోని ములుగుపల్లి జీసస్ పవర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మంగపేటలో నూతన రోడ్లు మంజూరు

## ప్రభుత్వం జీడీఎఫ్ నిధులు మంజూరు చేయాలి

## మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సీతక్క

## పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి

*మంగపేట డిశంబర్25, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వేమా రవి అధ్యక్షతన ఆదివారం ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిధిగా ఆల్ ఇండియా మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. మంగపేట మండలంలోని నూతనంగా రోడ్లుకు నిధులు మంజూరు చేయించిన వారికి ఎమ్మెల్యేలకు సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా మంజూరైన రోడ్ల వివరాలను సీతక్క విలేకరులకు వివరించారు. మంగపేట మండలంలోని ఆర్అండ్బీ రోడ్డు నుండి అఖినేపల్లి మల్లారం వరకు రూపాయలు 2కోట్ల 42లక్షలు, ఆర్అండ్బీ రోడ్డు ను ండి తిమ్మాపూర్ క్రాస్ మీదుగా రాంచంద్రునిపేట వరకు రూపాయలు 28లక్షలు, బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్డు నుండి తిమ్మాపూర్ మీదుగా దోమెడ వరకు రూపాయలు 1కోటి 60లక్షలు, ఆర్ఎండ్బీ ఏటూర్నాగారం నుండి బ్రాహ్మణపల్లి వరకు రూపాయలు 7కోట్ల 15లక్షలు నూతనంగా రోడ్లను మంజూరు చేశారు. వాటి విలువ 11కోట్ల 45లక్షలు మంజూరయ్యాయని సీతక్క తెలిపారు. మంగపేట మండలంలోని పలు గ్రామ పంచాయితీలకు కూడా రోడ్లను మ ంజూరు చేయడం జరిగిందని అదే విధంగా ఏటూర్నాగారం ఐటీడిఏ నుండి కూడా నూతనంగా రోడ్లు మంజూరు చేయడం జరిగిందని పాత చీపురు దుబ్బ , కొత్త చీపురు దుబ్బ , బ్రాహ్మణపల్లి గ్రామంలో అంర్గత రోడ్లు మంజూరు చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సీతక్క డిమాండ్ చేశారు. ములుగు ప్రాంత ప్రజలు తెలంగాణా రాష్ట్రంలో ఉన్నారని అభివృద్ధికి సహకరించాలని కోరుతూ అదే విధంగా ఎమ్మెల్యేలకు ఇవ్వాల్సి న జీడీఎఫ్ నిధులను ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయెక్క జీడీఎఫ్ ఫండ్ కూడా విడుదల చేస్తే ఆయా గ్రామాల అభివృద్ధి సహకరిస్తుందని సీతక్క ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివారెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పూజారి సురేంద్రబాబు, జిల్లా బీసీసెల్ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సి ంహారావు, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు వేమా రవి, యూత్ కాంగ్రేస్ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సర్ఖాన్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు బట్టరుశెట్టి గౌతంకుమార్, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయ్యోరి యానయ్య, మైప లాలయ్య, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, ముత్తినేని ఆదినారాయణ, చాద మల్లయ్య, మండల షోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు, కుర్సం రమేష్, చెట్టుపల్లి ముకుంధం చేట్టుపల్లి వెంకటేశ్వర్లు, పెల్లి సమ్మయ్య, తోట అశోక్, తాలూకా సంపత్, ఐరెడ్డి సంబిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.



# అంబరాన్ని అంటిన క్రిస్మస్ సంబరాలు

## -కాటాపురం చర్చిలో వైభవంగా వేడుకలు

## -మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలు ముగిసెను

## -కేకు కట్ చేసి, మిఠాయిలు పంచిన సర్పంచ్, ఎంపీటీసీ

## -ప్రజలను కాపాడే ఏసుక్రీస్తు దివెంచేను

*తాడ్వాయి ప్రభాతవార్త:*

మండలంలోని కాటాపురం వడ్డెర కాలనీలో గల చర్చిలో క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. మూడు రోజులపాటు ఈ చర్చిలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పాటలు, ఆటలు, డేకరషన్ పోటీలను నిర్వహించారు. శుక్ర, శని, ఆది మూడు రోజులపాటు ఈ కార్యక్రమాలకు జరిగిన కాటాపురం ఎస్సీ కాలనీ, బెస్తగుంపు, ఐలపురం, తంబపురం, అన్నారం, గంగరం, దామరవాయి, భూపతిపురం, గ్రామాలనుంచి



మహిళలు, పిల్లలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఫాస్టర్ ఏసురత్నం తన ఆమూల్యమైన సందేశాన్ని వినిపించారు. పేదలకు అండగా ఏసుక్రీస్తు నిలుస్తాడు అన్నాడు. ఆపద ఉన్నా వాళ్ళు ఏసుక్రీస్తును తలుచుకుంటే ఆపద నుంచి కాపాడుతాడు అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఏసు క్రీస్తును పూజించాలి అన్నారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్ద భాగీ నర్సి ంహీలు, బోడ ఏసురత్నం, ప్రజలకు, యువకులకు, విద్యార్థులకు నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరమ్మ, ఎంపీటీసీ మేడిశెట్టి జయమ్మ, రాసూరి సంజీవ, రామ్మోహన్, చల్లా రామరావు, బండేల వెంకన్న, బందెల సారయ్య, బందెల సామ్మయ్య పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతాయని తెలిసినా పట్టించుకోని అధికారులు

## పట్టింపులేని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు

## ప్రమాదకరంగా మారిన ములుగు-దేవగిరిపట్నం రోడ్డు

## లేపాక్షి రైస్ మిల్లు సమీపంలో సగం కట్ అయిన రోడ్డు

*ములుగు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :*

ములుగు, దేవగిరిపట్నం, పత్తిపల్లి ద్వారా పొట్లాపూర్ వెళ్లే రోడ్డు మార్గం మరీ ప్రమాదకంగా ఉంది. రోడ్డుకు కనీస మరమ్మతులు చేపట్టాల్సి న సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతాయని తెలిసి కూడా అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు నుండి దేవగిరిపట్నం, పత్తిపల్లి, అన్నంపల్లి ద్వారా పొట్లాపూర్ వెళ్లే రోడ్డు పై వర్షాకాలంలో కురిసిన వర్షాలు వరదల కారణంగా పలు చోట్ల రోడ్డు ఒక ప్రక ్క పూర్తిగా తెగిపోయి లోతైన గుంతలు ఏర్పడా ్డయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆ గుంతలో పడి వాహనచోదకులు ప్రాణాలు కోల్పోయే దుస్థితి నెలకొంది. వాస్తవంగా ఈ రోడ్డు గత కొన్నేళ్లుగా శిథిలమై ప్రజలు రవాణ చేయలేని పరిస్థితిలో ఉంది. రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరినప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ములుగ ు జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ములుగు - దేవగిరిపట్నం వెళ్లే రోడ్డు మార్గంలో లెపాక్షి రైస్ మిల్లు సమీపంలో రెండు చోట్ల వరద కారణంగా రోడ్డు తెగిపోయింది. ప్రజలు నిత్యం లోతట్టు గ్రామాల నుండి ములుగు జిల్లా కేంద్రానికి వస్తూ పోతూ ఉంటారు. ఇది జరిగి ఇప్పటికీ మూడు నెలలు గడుస్తున్నప్పటికీ కనీస మరమ్మతులకు నోచుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. అయితే వరద కారణంగా రోడ్డు తెగిపోయి రవాణ యోగ్యంగా లేనప్పుడు, ప్రజల ప్రాణాలు పోయే రీతిలో ఉన్నప్పుడు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కనీస మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుంది. ములుగు - దేవగిరిపట్నం రోడ్డు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ పరిధిలోకి వస్తుంది. పీఆర్ రోడ్ల పరిస్థితిని పర్యవేక్షించడానికి మండలానికి ఒక ఇంజనీరింగ్ అధికారి ఉండటంతో పాటు జిల్లా కేంద్రంలో డీఈ, ఈఈ లు కూడా ఉంటారు. అయితే ములుగు జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న రోడ్డు పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నప్పటికీ అధికారులకు పట్టింపు లేకపోవడం విడ్డూరంగా ఉంది. పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ అధికారుల తీరుపై ఈ ప్రాంత ప్రజలు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కలిగించాలని పలువురు కోరుతున్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వెంకటాపురం(నూగూరు),డిశంబర్25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోండాపురంలో వెల్విజన్ పౌండేషన్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు భక్తిశ్రద్దలతో ఆరాదన నిర్వహించి బైబిల్లోని అంశాలను వారికి వారికి ఉపవ్యాసం చేయడంతో శ్రద్ధగా భక్తితో దేవుని కృపకు పాత్రులయ్యారు అనంతరం పౌండేషన్ ఇంచార్జీ అమోస్ అదర్యంలో నూతన వస్త్రాలను పంపిణీ నిర్వహించారు ఈకార్యక్రమంలో జీవనజ్యోతి,సుశీల,మరియు సంఘం సభ్యులు పాల్గోన్నారు.



# క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి సిఎం కేసిఆర్ కృషి

## క్రీస్తు బోధనలు అందరికి ఆచరణీయం

## ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

*వెంకటాపూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :*

క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి రా ష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పలు పథకాలు ప్రవేశపెడుతున్నారని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని కర్మెల్ చర్చి మందిరంలో పాస్టర్ రామిండ్ల రాజేందర్ అధ్యక్షతన ఆదివారం క్రిస్మస్ వేడుకులు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ తో పాటు ములుగు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో సిఎం ముందుకు పోతున్నారని అన్నారు. క్రీస్తు బోధనలు ఆచరించి శాంతి బోధన అనుసరించి మానవులందరూ సన్మార్గంలో పయనించాలని లోకంలో శాంతి కోసం అందరు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరీ సోదరులకు జడ్పీ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, డిసిసిబి డైరెక్టర్ మాడుగుల రమేష్, వెంకటాపూర్ మండలంలోని ఎం పీటీసీలు, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, సీనియర్ నాయకులు మల్క రమేష్, మండల ప్రధానకార్యదర్శి మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# పీడీఎస్ బియ్యం పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

**వాంకిడి,ప్రభాతవార్త :**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు తమకు అందిన పక్కా సమాచారం మేరకు వాంకిడి మండలంలోని వివిధ గ్రామాల నుండి మహారాష్ట్రకి ప్రభుత్వ రాయితి బియ్యంను రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు వాంకిడి గ్రామంలోని చెక్‌పోస్టు వద్ద అనుమానంగా ఉన్న ఓ మిని వ్యాన్‌ని ఆపి అందులో చెక్ చేయగా సుమారు 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పట్టుకుని ఆసిఫాబాద్ మండలం రవిచంద్ర కాలనీకి చెందిన రసుతి రాజేష్ వద్దన ఉన్న ప్రభుత్వ రాయితీ బియ్యంను పట్టుకుని వాంకిడి పోలీస్ స్టేషన్‌లో అప్పగించి ఒకరిపై కేసు నమోదు చేసి పట్టుకున్న బియ్యాన్ని సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ సుధాకర్ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ సందీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# కాగజ్‌నగర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**
క్రిస్మస్ వేడుకలను ఆదివారం కాగజ్‌నగర్‌లో క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమాచర్చి,సీఎస్ఐచర్చి,బిలివియర్స్ ,గాంధీనగర్-2లోని నజరేత్ గాస్పల్ చర్చిలు క్రైస్తవ భక్తులతో కోలాహలంగా మారాయి. క్రైస్తవులు ఉదయం నుంచే చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్‌కట్ చేశారు. ఏసుక్రిస్తు జన్మదిన వేడుకల సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్లు, మత పెద్దలు, క్రిస్తు సందేశాన్ని భక్తులు అందజేశారు. రంగు రంగుల దీపాలతో, నూతన వస్త్రాలతో చిన్నారులు ఆడిపాడి అలరించారు. గాంధినగర్-2లోని నజరేత్ గాస్పల్ చర్చిలో వితంతువులకు పాస్టర్ ఇస్సాక్ రాజేందర్ బట్టలు పంపిణి చేశారు. ఆయా కార్యక్రమాల్లో లుదియా సంఘం సభ్యులు, పాస్టర్లు, క్రైస్తవ మతపెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.



# సీఐటియూ 3వ మండల మహాసభలు

**బెజ్జూర్,ప్రభాతవార్త :**
బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం సీఐటియూ బెజ్జూర్ మండల మూడవ మహాసభలు నిర్వహించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా సీఐటియూ రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యురాలు ఆర్.త్రివేణి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై సీఐటియూ నిరంతం పోరాటం చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని వాటిని సాధించుకునేందుకు కార్మికులందరూ ఏకమై పోరాడల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, నాయకులు వైశాలి, కృష్ణమాచారి, గోరంట్ల వసంత్, రాములు, విజయ్ కుమార్, స్వప్న, సత్యశ్రీ, రమాశ్రీ, తిరుపతమ్మ, నాగమణి, దుర్గాబాయి, భద్రభాయ్, అన్ని వర్గాల కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని,భారతరత్న అటల్‌బిహార్ వాజ్‌పేయికి ఘన నివాళులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
దారబ్జీ ఫ్యాక్టరీ బోస్లే మోహన్‌రావు పాటిల్ కార్యాలయంలో దివంగత మాజీ భారత ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు జాతికి చేసిన సేవలను, అటల్ జీ కుల మత బేధాలు లేకుండా కలాంని రాష్ట్రపతి చేయడం, అటల్‌జీ భారత రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయడం, అటల్ జీ తనదైన ధార్మనికత, దూరదృష్టితో దేశాభి వృద్దిని కొత్త పుంతలు తొక్కించారని, పొఖ్రాన్ పరీక్షలతో దాయాది దేశం పాకిస్థాన్‌తో పాటు అగ్ర రాజ్యాలకు గట్టి సంకేతాలు పంపించారని, శాస్త్ర సాంకేతిక పరిశోధనల్లో అబ్దుల్ కలాం బృంధానికి పూర్తి స్వేచ్ఛనిచ్చి భారత అంతరిక్ష పరిశోధన రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారని, భారత విదేశాంగ మంత్రి హోదాలో ఐక్యరాజ్య సమితిలో తొలిసారిగా హిందీలో ప్రసంగించి వాజ్‌పేయ్ చరిత్ర సృష్టించారని, యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించి హిందీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చారని, జాతీయ సుపరిపాలన దినోత్సవ వేడుకలను జరుపుకున్న బిజెపి నాయకులు, అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకుని పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో సుభాష్, కౌన్సిలర్ గాలి రవి, అల్లం దిలీప్, మనోజ్‌సేట్, విలాస్ పటేల్, మాణిక్, పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ముధోల్, ప్రభాతవార్త :**
ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే క్రిస్మస్ వేడుకలను ముధోల్ మండల వ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ముధోల్ మండలంలోని మమ్రే ప్రార్థన మందిరంతో పాటు మండలంలోని విట్టోలి, తరోడా, రువ్వి, ఎడ్‌బిడ్ గ్రామాల్లో చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయాన్నే స్నానమాచరించిన క్రైస్తవులు కొత్త దుస్తువులు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీంతో చర్చిలన్నీ క్రైస్తవులతో కిటకిటలాడాయి. వేకువజామున ఐదు గంటలకు మొదటి ఆరాధనతో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆయా చర్చిల ఫాస్టర్లు దైవ సందేశాన్ని క్రైస్తవ భక్తులకు అందించారు. గీతాలాపణలు, బైబిల్ పారాయణతో చర్చిలు మారుమ్రోగాయి. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ప్రజలందరిపై ఏసుక్రీస్తూ కృపాకటాక్షాలు ఎళ్లవేళలా ఉండాలని కోరుకుంటూ క్రిస్మస్ కేక్‌కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



నిర్మల్ వార్త

# వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

## ... ఎస్ఐ రజనికాంత్

**పెంబి,ప్రభాతవార్త :**
వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని పెంబి ఎస్ఐ రజనికాంత్ అన్నారు. ఆదివారం రోడ్డు మీద వాహనాల తనిఖీలు నిర్వహించి, వాహనదారులకు సంబంధించిన అన్ని దృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. సరైన దృవపత్రాలు లేని వాహనాలకు చలాన్‌లను విధించారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను క్లీయర్ చేసుకోవాలని సూచించారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పెంబి,ప్రభాతవార్త :**



ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా పెంబి మండల కేంద్రంలోని జీసస్ మీరాకిల్ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. క్రీస్తు పాటలతో, సంగీత వాయిద్యాలతో ఏసు ప్రభువుని ఆరాధించి ప్రార్థనలు చేసి కేక్‌కట్ చేశారు. ఈ వేడుకల్లో దైవ జనుడు ఏసుదాసు, గోదూరి నవన్, గోదూరి భాస్కర్,సైమాన్ రాజు, విల్సన్, వరప్రసాద్, సాయికిరణ్, క్రైస్తవులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్

**జైనూర్,ప్రభాతవార్త :**
క్రైస్తవుల క్రిస్మస్ పండుగను మంలడంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని రెండు రోజులుగా చర్చిలను ముస్తాబు చేయగా ఆదివారం ఏసుక్రిస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వం క్రిస్మస్‌ను పండుగను పురస్కరించుకుని నిరుపేదల క్రైస్తవులకై సరఫఋా చేసిన దుస్తులను జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎలియ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జాడి రవీందర్, తదితరులు ఉన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్
వార్త



## పాత్రికేయుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజేహెచ్ 143 ఎనలేని కృషి

**జైనూర్,ప్రభాతవార్త :**

పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజేహెచ్ 143 సంగం ఎనలేని కృషిచేస్తునట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్ అన్నారు. ఆదివారం జైనూర్ మంలడ కేంద్రంలోని కెరళా గ్రామర్ పాఠశాలలో జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాల పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో పాత్రియుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం, ఇళ్ల కోసం కలిసి కట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం జైనూర్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా మొహమ్మద్ సాజీత్, అధ్యక్షుడిగా రాము, ఉపాధ్యాక్షుడిగా షర్ఫోద్దీన్, ప్రధాన కార్యదర్శిగా గెడాం దత్త, కోశాధికారిగా జాదవ్ శ్రావణ్, కార్యదర్శిగా పుల్లారె విజయ్, సహాయ కార్యదర్శింగా సొలంకి ప్రకాష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేహెచ్ 143 సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, హౌజింగ్ కమిటి జిల్లా అధ్యక్షుడు జాడి హనుమయ్య, జిల్లా నాయకులు తుకారాం, సంతోష్, రాష్ట్ర నాయకులు ఉప్పుల యోగానంద స్వామి, నాయకులు షేక్ జమిల్, దావునే ప్రకాష్, రామేశ్వర్, జిల్లాపల్లి శంకర్, నాగ్‌నాథ్, కాంబ్లె అన్నరావు, షేక్ ఫజల్, సుదాం, జాకీర్, తదితరులు ఉన్నారు.



## ఘనంగా అయ్యప్ప పడిపూజ

**జైనూర్,ప్రభాతవార్త :**

మొదటిసారి మాల వేసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పడిపూజతో కలెక్టర్ క్యాంపు కార్యాలయం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాంతి కార్యాలయంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. పూజారులు మసునూరి భాస్కర శర్మ, సాయి కిరణ్ శర్మలు పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప అష్టోత్తరంతో పాట కలెక్టర్ భార్య శ్రీజ కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఎపప్పుడు నిశ్శబ్ధంగా ఉండే క్యాంపు కార్యాలయం ఉదయం నుండి అయ్యప్ప స్వాములతో సందడిగా కనిపించింది. అయ్యప్ప స్వాములు చేసిన పేటతుల్లి అందరికి ఆకట్టుకుంది. అనంతరం కలెక్టర్ పడి ముట్టించారు. పడిపూజకి ఆసిఫాబాద్ స్వాములతో పాటు కాగజ్‌నగర్, రెబ్బెన, తిర్యాణి, వాంకిడి మండలాలు చెందిన అయ్యప్ప భక్తులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి, జిల్లా జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు,జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ గాధవేణి మల్లేష్, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి, బీఆర్‌ఎస్ నాయకులు మంగ, సాయినాథ్ పాల్గొన్నారు.



## క్రీస్తు బోధనలు అందరికి ఆచరణీయం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

ఏసుక్రీస్తు బోధనలు అందరికి ఆచరణీయమని జడ్పీచైర్మన్ కోవలక్ష్మి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంతో పాటు మంలడంలోని అన్ని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్‌చేసి చిన్నారులకు తినిపించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ అందరినీ ప్రేమించాలి, శాంతి మార్గంలో నడవాలి, సేవాభావంతో మెలగాలి అన్న క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమన్నారు. క్రీస్తు బాటలో నడిస్తే ఈ ప్రపంచంలో మోసాలు, పాపాలు ఉండవని, యుద్దాలకు ఆస్కారం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తూ అన్ని మతాల ముఖ్య పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. క్రిస్టియన్ సొదర, సోదరీమణులకు నూతన బట్టలిచ్చి. విందు ఇస్తున్న గొప్ప సంస్కృతిని నెలకొల్పిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఆసిఫాబాద్ మైనార్టీ నాయకులు, యువ నాయకుడు కోవ సాయినాథ్, సాయి శ్రావణ్, ఆర్బేజ్, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలం మాలిని గ్రామ పంచాయతీ పరిధిలోని మానిక్ పటార్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఎస్ఐ సోనియా పాల్గొని 34 పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 కిలోల బియ్యం, బ్లాంకెట్స్, పండ్లు, యువతకు క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు నిరుపేదకుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఏ సమస్య ఉన్న పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, యువత చెడు వ్యసనాలకు లోనుకావద్దని, అసాంఘీక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకటేశ్వర్లు, హరిలాల్, చారి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

దేశమాజి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో బీజేపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ బాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి నిరుపేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఆర్థిక సామాజిక అభివృద్ధి రక్షణ సంస్కరణలను పల్లె నుండి పట్టణ అనుసంధానం విధానాలతో భారత ప్రజలకు సుపరిపాలన అందించిన వాజ్‌పేయి చిరస్మరణియులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి చర్ల మురళి శ్రీశైలం, మండల అధ్యక్షుడు గణేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కుమ్రం వందన, మండల నాయకులు రాజేష్, సత్యం, వినోద్, రాధిక తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసికోల్లాసం

**జైనూర్,ప్రభాతవార్త :**

క్రీడలతో శారీరక దారుడ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని మార్లవాయి గ్రామంలో హైమాన్‌డార్ఫ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డార్ఫ్ స్మారక క్రికెట్ పోటీలను పద్మశ్రీ కనక రాజుతో కలిసి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ప్రొఫెసర్ హైమాన్‌డార్ఫ్ వారి జీవితాన్ని ఆదివాసుల అభ్యున్నతికి అంకితం చేశారని, ఆదివాసుల్లో కలిసి మెలిసి ఉంటు జీవనశైలిపై, కుమ్రం భీం పోరాటానికి గల కారణాలపై అధ్యాయనం చేసి అప్పటి ప్రభుత్వానికి నివేదికలు అందించారని తెలిపారు. మహోన్నతవ్యక్తి హైమాన్‌డార్ఫ్ స్మారక క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ కనక రాజు, సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్, నేతకాని మహార్ సంఘం రాష్ట్ర కన్వీనర్ జాడి రవీందర్, షెడ్యూల్డ్ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్, రాజేష్, శ్రీకాడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా అటల్ బిహారి వాజ్‌పాయి జయంతి

**బెజ్జూర్ ,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండలంలోని పాపన్నపేట గ్రామంలో ఆదివారం బీజేపి సినియర్ నేత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా పేద వృద్ధులకు బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ రగ్గులు పంపిణి చేశారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆయన వివరించారు. పార్టీ అభివృద్ధికి బీజేపి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని వారు సూచించారు. ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తు సమస్యల పారిష్కారం కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాడి దిగంబర్ జిల్లా ఉపాధ్యాక్షుడు ధోని శ్రీశైలం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, వీరభద్రచారి, మేడి కార్తిక్, మురళీధర్ గౌడ్, తాళ్లరామయ్య, వసీవుల్లాఖాన్, బెనికి శ్యాంసుందర్, విలాస్, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు



## అమరవీరులకు ఘన నివాళి

**చింతలమానేపల్లి,ప్రభాతవార్త :** ఇటీవల 18 మంది జవాన్‌లు ప్రయాణిస్తున్న ట్రక్కు లోయలో పడి మృతిచెందగా అమరజవాన్‌లకు జవాన్‌లకు చింతలమానేపల్లి మండల కేంద్రంలో ఘన నివాళులర్పించారు. జవాన్‌లు మృతిచెందడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎపి దుబ్బుల నానయ్య బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దుబ్బుల వెంక న్న, ఆర్మీ జవాన్ చంద్రశేఖర్, మండల నాయకులు రత్నం పాపయ్య, జునుగరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

హాజీపూర్, ప్రభాతవార్త:

తెలంగాణలో రాబోయేది బిజెపి సర్కేరేనని బిజెపి మండల అధ్యక్షులు బొలిశెట్టి తిరుపతి అన్నారు. మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి 98వ జయంతి సందర్భంగా ఆదివారం బిజెపి పార్టీ హాజీపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బొలిశెట్టి తిరుపతి మాట్లాడుతూ వాజ్‌పేయి ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుండి ప్రధానమంత్రిగా భారతదేశంలో ఒక చెరగని ముద్రగా నిలిచిపోయారని కొనియాడారు. దేశంలో రెండు సార్లు అధికారంలోకి వచ్చామంటే అది వాజ్‌పేయి నేర్పి సిద్ధాంతలేనని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన జరగాలని కోరుకుంటూ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. వాజ్‌పేయి స్ఫూర్తితో ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొలిశెట్టి తిరుపతి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మాదవరపు వెంకటరమణ రావు, మోటపలుకుల తిరుపతి, బొప్పు సతీష్, నడిపెల్లి నర్సింగరావు, బోయిని నరేష్, స్వామి రెడ్డి, రాజనర్సు, రాజేష్, సాయి, కమలాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అటల్ బీహారి వాజ్‌పేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నస్పూర్, ప్రభాతవార్త:

మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారి వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో ఆదివారం నస్పూర్ పట్టణంలోని ప్రగతి మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ అటల్ బీహారి వాజ్‌పేయి ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. భారతదేశ అభివృద్ధిలో అటల్ బీహారి వాజ్‌పేయి చేసిన కృషి గొప్పదని అన్నారు. సింగరేణి కార్మికులను క్రీడలలో ప్రోత్సహించడానికి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు పట్టి వెంకట కృష్ణ, సత్రం రమేష్, ఈర్ల సదానందం, మధు, సతీష్ రావు, రమణ రావు, శ్రీదేవి, వెంకటేష్, చక్రి, శ్రీనివాస్, పాషా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## తనుగుల ఇండ్ల స్థలాల బాధితులకు దళిత సంఘాల మద్దతు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన దళితుల పోరాటానికి మద్దతు తెలపాలని రాష్ట్రంలోని వివిధ దళిత సంఘాల మద్దతు కోరకు వారిని కలిసినట్లు తనుగుల దళిత సంఘం నాయకులు కోరారు. ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేద్దామని జమ్మికుంట మండలం తనుగుల గ్రామ దళితులు నిర్ణయించుకున్నారు. ముందస్తు చేయబోయే ధర్నాకు, రాష్ట్రంలో ఉన్న దళిత సంఘాల, ఇతర సంఘాల మద్దతు తెలపాలని కోరుతూ దళిత లిబరేషన్ ఫ్రంట్ సంఘాన్ని మద్దతు కోరగా న్యాయమైన పోరాటానికి తమ సంఘం ఎల్లవేళలా ముందు ఉంటుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్వాడి సుదర్శన్ అన్నారు. దళిత కుటుంబాలకు జరిగిన అన్యాయాన్ని విచారణ చేసి తనుగుల గ్రామాన్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మర్వాడి సుదర్శన్ మాట్లాడుతూ.... దళితులు ఇండ్ల స్థలాల భూములు పోవడానికి కారకులైన గ్రామ ప్రజా ప్రతినిధులను, గ్రామ ధృవీకరణ పత్రం ఆధారం చేసుకుని పట్టా మార్పిడి చేసిన ఎమ్మార్వో నారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంత వరకు అలాగే తనుగుల గ్రామ ఇండ్ల స్థలాలు తిరిగి హరిజన కాలనీ పేరు మీద పట్టా మార్పిడి చేసేంత వరకు గ్రామ దళితులతో పాటు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఇలా అక్రమ పట్టాకు సహకరి ంచిన గ్రామ ప్రజా ప్రతినిధులను దళిత ద్రోహులని అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పాలకుర్తి, ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఏసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ సోదరులు గత రాత్రి నుంచి చర్చిల్లో పొద్దుపోయే వరకు ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ఆదివారం ఉదయం అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఏసు ప్రభు సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా పలు చర్చిల్లో పలువురు ప్రజాప్రతినిధులు హాజరై ఏసు క్రీస్తు బోధనలను కొనియాడారు. ఆయన బైబిల్ ద్వారా ఆయన చూపిన మార్గం అనిర్వచనీయమని నాయకులు పేర్కొన్నారు. కొన్ని చర్చిల్లో పేదలకు వస్త్ర దానం నిర్వహించారు. జీడినగర్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సూర సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఏసు సందేశాన్ని ప్రతీ ఒక్కరూ మతాలకు అతీతంగా ఆచరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. అనంతరం ఆయన అక్కడ ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలోపాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు క్రైస్తవ సోదరులున్నారు.



## జనారణ్యంలో వానరాల స్వైరవిహారం.....

### మండల కేంద్రంలో స్థానికుల నిత్య నరకయాతన

### కొండెంగలతో భయం కలిగించాలి, లేదంటే జంగల్‌లో విడిచి పెట్టాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త

జనారణ్యంలో వానరాల స్వైరవిహారంతో జనాలు క్షణ క్షణం భయం గుప్పిట్లో గడుపుతున్నారు. వందల సంఖ్యలో ఇండ్లలో చొరబడుతూ నానాహంగామా చేస్తూ నరకయాతన చూపిస్తున్నాయి. ఇండ్లతో బాటు గ్రామ సమీపంలో ఉన్న పంట చేన్లను ధ్వంసం చేస్తు, కరాళ నృత్యం చేస్తున్నాయని చిగురుమామిడి గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. చిన్న పిల్లలను సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని అంటున్నారు. ప్రతి రోజు ఏం నష్టం తెచ్చిపెడతాయోనని దిగులు చెందుతూ కాలం వెళ్లదీస్తున్నారు. టీవీల ఆంటీనాలు, డిష్ ఛత్రీలు, కేబుల్ లైన్లు, ఇంటి పైకప్పులు, పాస్టిక్ రేకులు, ఇండ్లలో ఉండే వంట పదార్థాలతో బాటు ఫలాన అని చెప్పలేని విధంగా కోతులు నష్టాన్ని కలిగిస్తున్నాయి అని ఆపోతున్నారు. భవిష్యత్‌లో కోతుల బెడద ఇలానే కొనసాగితే దిన దిన గండంలా బతకాల్సి వస్తుందని చిగురుమామిడి మండల ప్రజలు ఆపన్నహస్త, సాయం కోసం ఎదిరి చూస్తున్నారు. కోతులను పట్టి జంగల్‌లో విడిచి పెట్టడం లేదంటే సంతతి వృద్ధి కాకుండా తగు మార్గాలను అన్వేషించాలని ప్రజలు వేడుకుంటున్నారు. లేదంటే కొండెంగలను గ్రామంలో పదుల సంఖ్యలో విడిచిపెట్టినట్లు అయితే వీటి భయానికి కోతులు గ్రామాలను విడిచి వెళ్ళిపోతాయని జంతు ప్రేమికులు అంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించి కోతుల బెడద నుండి రక్షించబడే విధంగా ప్రయత్నాలు చేసుకోవాలి.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నస్పూర్, ప్రభాతవార్త:

స్వాతి ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల



ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నస్పూర్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి తీపి గుర్తులను నెమరువేసుకుంటూ, ఒకరొనొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ రాజుతో పాటు పలువురు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విద్యాసాగర్, శ్రీనివాస్, లింగం రవి, నాగభూషణం, లక్ష్మణ్, శ్రీనివాస్, రాజగోపాల్, రవి, రంగు వేణు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు శిశుమందిర్ విద్యార్థులు

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు



ఈనెల 24,25 తేదిల్లో ఆదిలాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి ఖేల్‌కూద్‌లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి ఖేల్‌కూద్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. పాఠశాలకు చెందిన రిషి, సౌజన్య, తిరుపతి, అన్విత ఎంపికైనట్లు వివరించారు. వీరు జనవరి 21,22,23వ తేదిల్లో శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం తద్కపల్లి సిద్దిపేట జిల్లాలో జరిగే ఖేల్‌కూద్‌లో పాల్గొంటారన్నారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రభంధకారిణి సభ్యులు, ఆచార్యులు అభినందించారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** క్రైస్తవ సోదరులకు ముఖ్యమైన పండుగ క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుభాంకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు జన్మించిన ఈ శుభదినాన అందరికి శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అన్ని పండుగలను వైభవంగా నిర్వహిస్తున్నారని ప్రతి మతాన్ని సమానంగా చూస్తున్నారని, సర్వమత సౌభాతృత్వంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి శాంతిని అందజేశాయన్నారు. ఈ క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం నింపాలని, ఇంటింటా ఆనందపు కాంతులు వెల్లివిరియాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ అభిలాషించారు.




# గ్రామాల అభివృద్ధి సిఎం కేసీఆర్ లక్ష్యం

- రాష్ట్రంలో సాగు,తాగునీటికి కొదువ లేదు
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి సిఎం కెసిఆర్ లక్ష్యమని రాష్ట్రంలో తాగు,సాగునీటికి డోకా లేదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.రాయికల్ మండల ఆలూరు గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్,వారి అనుచరులు 20 మంది యువకులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో బిజెపి,కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం పచ్చదనంతో,పరిశుభ్రతలో పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతుందన్నారు.ప్రతిపక్ష జీవన్‌రెడ్డి అధికారంలోకి వస్తే 2500 పెన్షన్ ఇస్తాననడం హాస్యాస్పదంగా ఉందని,గతంలో 200 కూడా సరిగా ఇవ్వలేని కాంగ్రెస్,ఇప్పుడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా 1000 పెన్షన్ లేదని అన్నారు.ప్రతి గ్రామంలో హరితహారం,వైకుంఠదామం,కంపోస్టు షెడ్డు,పల్లె ప్రకృతి వనం,గ్రామ పంచాయతీలకు వచ్చే నిధుల్లో 10 నెలలుగా కేంద్ర బిజెపి సర్కార్ కోత విధిస్తున్నారన్నారు.గతంలో నియోజకవర్గంలో 23 వేల ఎకరాల్లో పంట సాగు విస్తీర్ణం ఉంటే నేడు ఒక్క రాయికల్ మండలంలో నేడు 18 వేల ఎకరాల్లో పంట సాగు విస్తీర్ణం,కాళేశ్వరం,మిషన్ కాకతీయ కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాల పెరుగుదల,రైతుబంధు పథకం ద్వారా ఇప్పటి వరకు 70వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు.కేంద్రం బిజెపి



ప్రభుత్వం రైతులు పండించే బియ్యం ఎగుమతిపై 20 శాతం సెస్సు,నూకల ఎగుమతి నిషేదం,వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అన్ని కుల వృత్తుల,కుల సంఘాల అభివృద్ధికి పెద్దపీట,తెలంగాణ రాష్ట్రంలో విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.రాయికల్ పట్టణ హనుమాన్, మండలంలో అయోధ్య,రామోజీపెట్,తాట్లవాయి రామాలయాలకు నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, బిజెపి నాయకులు ఆలయాలకు ఎన్ని నిధులు ఇచ్చారు చెప్పాలన్నారు. అన్ని మతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ రాజిరెడ్డి,సర్పంచ్ భాగ్యలక్ష్మి,ఎంపిటిసి సురేందర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి రాజన్న,ప్యాక్స్ డైరెక్టర్ మల్లారెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణం మరియు నాంపల్లిలో క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు, మున్సిపల్ పాలకవర్గం తరపున క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు పుట్టినరోజు క్రిస్మస్ సందర్భంగా ప్రభువు దీవెనలు అందరిపై ఉండి చేసే పనులలో విజయాలు కలగాలని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పండుగలను కుల మతాలను గౌరవిస్తూ ప్రతి పండుగలో సంతోషాన్ని నింపేవిధంగా బతుకమ్మ పండుగకు బతుకమ్మ చీర, రంజాన్‌కు ముస్లిం సోదర సోదరీమణులతో పాటు క్రిస్మస్‌కు బట్టలను పంపిణీ చేస్తుందన్నారు. క్రైస్తవ సోదరుల ప్రార్థనా మందిరం కొరకు ఎమ్మెల్యేను స్థలాన్ని కేటాయించాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించి మర్రిపల్లిలో స్థలాన్ని



కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు క్రైస్తవ సోదరుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్లు జడల లక్ష్మి శ్రీనివాస్, నీలం కళ్యాణి శేఖర్, నరాల శేఖర్, కోఆప్షన్ సభ్యులు నీరటి సువర్ణ మల్లేశం, నాయకులు పొలాస నరేందర్, పాస్టర్లు మోజెస్, రాజు పెద్ద ఎత్తున క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ బ్యాక్స్‌ల్లో భవిష్యత్తు.. అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్

- నేడే ఓట్ల సెస్ ఎన్నికల లెక్కింపు
- ఓటుకు నోటు పని చేస్తుందా
- ఎవరి ధీమాల్లో వారే

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలంలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉండగా, స్వతంత్ర అభ్యర్థులు సైతం ప్రచారంలో పోటీ పడగా,ప్రధాన అభ్యర్థులకు కంటి మీద కునుకు లేకుండా చేశారు. మండలంలో ప్రధాన పార్టీలైనా బీఆర్ఎస్, బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నుంచి అభ్యర్థులు నువ్వా.. నేనా అన్న చందంగా సెస్ ఎన్నికల పోటీలో నిలిచారు. అదేవిధంగా బీఎస్పీ పార్టీ అభ్యర్థి సైతం ప్రచారంలో దూసుకపోయాడు. కాగా మండలంలో 6890 ఓట్లు ఉండగా, అందులో 6030 ఓట్లు పోలయ్యాయి. మండల వ్యాప్తంగా 21 ఓటింగ్ కేంద్రాల్లో 85 శాతం ఓటు నమోదు అయింది. గతంలో మాదిరి ఎన్నికల కంటే ఈ సారి ఓటర్లు పూర్తిగా ఓటింగ్‌ను వినియోగించుకునేందుకు ముందుకు వచ్చారు. దీంతో ఓటింగ్ శాతం పెరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు సైతం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా సోమవారం ఓట్ల లెక్కింపుతో కోనరావుపేట సెస్ కార్యాలయంలో




జెండాను ఎవరు ఎగురా వేస్తారనే టెన్షన్ కాస్త అభ్యర్థులతో పాటు, మండల ప్రజల్లో సైతం నెలకొంది. మరి కొన్ని గంటల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో మండలంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## రాజన్నను దర్శించుకున్న మహారాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వివేక్ ఎల్ భీమన్వార్




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ఆదివారం మహారాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వివేక్ ఎల్ భీమన్వార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందజేశారు. వారివెంట ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

## శ్రీలక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకున్న జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహా స్వామి వారిని ఆదివారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి దర్శించుకున్నారు.దేవస్థానం సాంప్రదాయంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్,స్వామివారి శేషవస్త్రం ప్రసాదం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు పెద్ద సంతోష్‌కుమార్,చిన్న సంతోష్‌కుమార్,మధుకుమార్,ఎంపిపి రమేష్,సర్పంచ్ శిల్ప రమేష్,మాజీ దేవస్థానం చైర్మన్ నేరెళ్ల సుమన్,మాజీ దర్మకర్తలు మామిడిపల్లి ధనుంజయ,చల్ల లక్ష్మన్,కాసం మల్లేషం,గుమ్మడి రమేష్ పాల్గొన్నారు.

## క్రిస్మస్ ను అధికారికంగా నిర్వహించింది మన రాష్ట్రమే

- ఎమ్మెల్సీ పాడి

**వీణవంక, ప్రభాత వార్త:** దేశంలో క్రిస్మస్ పండుగను అధికారికంగా నిర్వహించింది మన రాష్ట్రమేనని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని ఘన్ముకుల గ్రామంలోని శారోన్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హజరై కేక్ కట్ చేసి క్రైస్తవ పాస్టర్లకు, సోదర, సోదరీమణులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వం నుండి వచ్చిన 1000 మందికి చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలోని ఏ రాష్ట్రంలో జరుగని విధంగా సిఎం కేసీఆర్ రాష్ట్రంలో అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. నన్ను ఎమ్మెల్యేగా చూడాలని ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలే ప్రభుత్వానికి ఆత్మ బంధువులని, పేదలకు సాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ పండుగ సందర్భంగా రెండు రోజులు సెలవు ప్రకటించింది మన ప్రభుత్వమేనని అన్నారు. మన దేశం భిన్నత్వంలో ఏకత్వమని, అన్ని కులాలు, మతాలు కలిసి ఉన్న దేశమన్నారు. మన ప్రభుత్వానికి పేదలే ఆత్మ బంధువులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టర్ రామలింగ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు నాగిడి సంజీవ రెడ్డి, గ్రామాల సర్పంచులు నీల కుమార్, సునీత మల్లారెడ్డి, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచులు భానుచందర్, కొమురయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

